RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్, బుధవారం 31 డిసెంబర్ 2025సంపుటి 100 సంచిక :40 పేజీలు 8వెల/5 రూ
Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krish-

## బంగ్లా మాజీ ప్రధాని ఖలీదా కన్నుమూత



ఢాకా : బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) చైర్ పర్సన్, మాజీ ప్రధాని బేగం ఖలీదా జియా (79) మంగళవారం ఉదయం కన్నుమూశారు. గుండె, కాలేయం, కిడ్నీ, ఊపిరితిత్తులు, ఉబ్బసం ఆర్థరైటిస్, కంటికి సంబంధించిన రుగ్మతలు ఇలా వరుసగా ఆరోగ్య సమస్యలతో చాలా కాలంగా బాధపడుతున్న ఖలీదా మంగళవారం ప్రార్థనల అనంతరం ఉదయం 6 గంటలకు కన్నుమూసినట్లు బిఎన్‌పి సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో తెలిపింది. బ్రిటీష్ ఇండియాలోని అవిభక్త దినాజ్‌పూర్ జిల్లాలో భాగమైన జల్పాయిగురిలో ఆమె జన్మించారు. ఆమెకు పెద్ద కుమారుడు తారిక్ రెహ్మాన్, ఇద్దరు కోడళ్లు, ముగ్గురు మనుమలు, మనుమరాండ్రు ఉన్నారు. ఆమె తన నాయకత్వ తీరు, ప్రతిపక్షాలతో వివరాలు 2లో..



### మెస్రం వంశీయుల
## మహా పాదయాత్ర

- పవిత్ర గంగా జలం కోసం 300 కి.మీ.ల మహా పాదయాత్ర
- మంచిర్యాల జిల్లా కలమడుగు శివారు గోదావరి నది చెంతకు బయలుదేరిన మెస్రం వంశస్థులు
- జనవరి 7న గంగా జలంతో ఆలయానికి తిరుగు పాదయాత్ర

ఆదిలాబాద్/ఉట్నూర్, డిసెంబర్,30 తరంగాలు:

ఆదివాసుల ఆరాధ్యదైవం నాగోబా జాతరలో మహా ఘట్టమైన గంగనీళ్ల సేకరణ కోసం మెస్రం వంశీయులు పాదయాత్రగా పయనమయ్యారు. జనవరి 18న చేపట్టే మహాపూజల నేపథ్యంలో నాగోబా అభిషేకాని కి అవసరమయ్యే గంగాజలం కోసం మెస్రం వంశీయుల మంగళవారం మహా వివరాలు 2లో..

### గుడ్ గవర్నెన్స్ నుంచి
## స్మార్ట్ గవర్నెన్స్‌కు



**ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలి**
**వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని పనిచేయాలి**
**మున్సిపల్ శాఖ సమీక్షలో కొత్త జోనల్ కమిషనర్లకు సీఎం రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం**

హైదరాబాద్, డిసెంబర్,30 తరంగాలు:

గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలని, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఎకానమి ఏరియాను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని అధి కారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని పనిచేయాలని కొత్త జోనల్ కమిషనర్లకు సీఎం సూచించారహైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్ మెంట్ విభాగం అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలనే తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నామని, క్యూర్ పరిధిలోని సిటీని 12జోన్లు, 60సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్వ్యవస్థీకరించామన్నారుపరిపాలనను పట్టాలెక్కించాలనేదే ప్రభుత్వ ఆలోచన అని, అత్యంత సంక్లిష్టమైన సమ స్య చెత్త నిర్వహణ అన్నారు. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకుందని, జోన్‌ల వారీగా సంబంధిత సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జోనల్ కమిషనర్లదేనని సూచించారు. జోనల్ కమిషనర్లు వివరాలు 2లో..

# నేత్రపర్వం..ఉత్తర ద్వార దర్శనం





**యాదగిరిగుట్టలో ఘనంగా వేడుకలు**
**యాదగిరిగుట్ట ఆలయంలో ఉత్తర ద్వార దర్శనమిస్తున్న లక్ష్మీనారసింహులు**

యాదగిరిగుట్ట, భద్రాచలం, డిసెంబర్,30 తరంగాలు:

: వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాష్ట్రంలోని వైష్ణవ క్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ప్రధాన ఆలయాలైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వార్లను ఉత్తర ద్వారం వద్ద దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. యాదగిరిగుట్టలో అర్చకస్వాములు.. 5.30 గంటలకు స్తంభోద్భవ నారసింహుడిని శ్రీలక్ష్మీ సమేతంగా ఉత్తర ద్వారం చెంతకు తోడ్కొని వచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. గరుడ సేవోత్సవం ముగిశాక, అలంకార తిరువీధి సేవా పర్వంతో ఆలయ అధ్యయనోత్సవాలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, డి.శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పాల్గొన్నారుభద్రాచలంలో వైకుంఠ ద్వారంలో కొలువుదీరిన శ్రీ సీతారామలక్ష్మణులువైకుంఠ ద్వారంలో దర్శనమిచ్చిన జగదభిరాముడభద్రాద్రిలో శ్రీ సీతారాములు వైకుంఠ ద్వారంలో దర్శనమివ్వడంతో భక్తులు దర్శించుకొని మురిసిపోయారు. ముక్కోటి అధ్యయనోత్సవాల్లో భాగంగా మంగళవారం వివరాలు 2లో..

### ఉగ్రవాదులకు బెంగాల్
## ప్రభుత్వ సహకారం

**ఓట్ల కోసమే చొరబాట్లకు సీఎం మమత ప్రోత్సాహం**
**కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆరోపణలు**



కోల్‌కతా, డిసెంబర్,30 తరంగాలు:

ఓట్ల కోసం బెంగాల్ ప్రభుత్వం బంగ్లా నుంచి చొరబాట్లను ప్రోత్సహిస్తోందని, తద్వారా సీఎం మమతా బెనర్జీ ఉగ్రవాదానికి సహాయ సహకారాలు అందిస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సంచలన వ్యాఖ్యలు చేశారు. కోల్‌కతా పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. అక్రమ చొరబాట్లు జాతీయ భద్రతకువెతికి మరీ ఏరివేస్తామని తేల్చిచెప్పారు. బంగ్లాదేశ్ సరిహద్దుల్లో రక్షణ కంచె ఏర్పాటుకు బెంగాల్ ప్రభుత్వం సహకరించడం లేదని, కనీసం భూమి ఇవ్వమని అడిగితే ఆ పని కూడా చేయడం లేదని ఆరోపించారు. 15 ఏళ్ల తృణమూల్ పాలనలో అవినీతి, భయం, అరాచకం పెచ్చుమీరాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేదల సంక్షేమ పథకాలను బెంగాల్ టోల్ సిండికేట్లు అడ్డుకుంటున్నాయని ధ్వజమెత్తారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వమే కొలువుదీరుతుందని ధీమా వ్యప్రవేశపెట్టిన పేదల సంక్షేమ పథకాలను బెంగాల్ టోల్ సిండికేట్లు అడ్డుకుంటున్నాయని ధ్వజమెత్తారు.

## జోష్.. హద్దు దాటొద్దు

- అర్ధరాత్రి 1 దాకా మెట్రో
- మద్యం దుకాణాలు అర్ధరాత్రి 12 గంటలకే బంద్
- బార్లు, పబ్‌లు, ఈవెంట్లకు రాత్రి 1 గంట వరకు అనుమతి
- తాగి రోడ్డెక్కితే తాట తీస్తాం..
- డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసుల వార్నింగ్



2లో..

### 4వ అతిపెద్ద ఆర్థిక
## వ్యవస్థగా భారత్

**జపాన్‌ను వెనక్కి నెట్టి స్థానంలోకి ఇండియా**




2లో..

## కలవరపెడుతున్న స్క్రబ్ టైఫస్ విస్తృతి

**రాష్ట్రంలో 2 వేలకు మించి పాజిటివ్ కేసులు**
**ఇప్పటికే 22కు చేరిన మరణాలు**
**మూడేళ్లుగా అత్యధిక పీడితులు చిత్తూరు జిల్లాలోనే**

అమరావతి డిసెంబర్,30 తరంగాలు:

రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు గణనీయంగా పెరిగాయి. గత రెండేళ్లలోనూ ఏటా వేయికి పైగా కేసులు వచ్చినా, అధికారికంగా మరణాలు నమోదు కాలేదు. ఈసారి ఏకంగా పాజిటివ్ కేసుల్లో మరణాల సంఖ్య 22కి చేరింది. అన్ని జిల్లాల్లోనూ కేసులు గుర్తిస్తున్నా.. గత మూడేళ్లుగా చిత్తూరు జిల్లాలోనే తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ జిల్లాలో 2023లో 548 పాజిటివ్ కేసులు రాగా, 2024లో 514, ఈ ఏడాది ఇప్పటివరకు 491 వరకు నమోదయ్యాయి. అక్కడ వ్యాధి ఉద్ధృతికి మూలాలపై వైద్యారోగ్య, అనుబంధ శాఖలు దృష్టి సారించలేదన్న విమర్శలు వస్తున్నాయి. తిరుపతి జిల్లాలోనూ వివరాలు 2లో..




## దుర్గం చెరువు ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం



- ఐదు ఎకరాల కబ్జాల తొలగింపు
- శాటిలైట్ చిత్రాల్లో బయటపడిన ఆక్రమణల చరిత్ర
- చెరువు రక్షణకు యుద్ధప్రాతిపదికన చర్యలు

హైదరాబాద్, డిసెంబర్,30 తరంగాలు::

చుట్టూ ఎత్తైన కొండల మధ్య సీక్రెట్ లేక్‌గా పేరొందిన దుర్గం చెరువును ఆక్రమణల చెర నుంచి విడిపించే దిశగా హైడ్రా కీలక చర్యలు చేపట్టింది. మాధాపూర్ ఇనార్బిట్ మాల్ వైపు దుర్గం చెరువు పరిధిలో అక్రమంగా ఆక్రమించిన సుమారు ఐదు ఎకరాల భూమిని హైడ్రా అధికారులు వివరాలు 2లో..

## దుర్గం చెరువు ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి

మంగళవారం తొలగించారు. మట్టితో నింపి వాహనాల పార్కింగ్‌గా ఉపయోగిస్తూ ప్రతి నెలా భారీగా అద్దెలు వసూలు చేస్తున్న దందాకు హైడ్రా చెక్ పెట్టింది. అక్కడున్న వాహనాలను ఖాళీ చేయించి తాత్కాలికంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, మట్టి తొలగింపుకు చర్యలు చేపట్టింది. దుర్గం చెరువులో జరుగుతున్న బహిరంగ ఆక్రమణలపై ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు. సంబంధిత శాఖల అధికారులతో క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని ఆదేశించారు. విచారణలో ఆక్రమణలు జరిగినట్లు నిర్ధారణ కావడంతో, కమిషనర్ ఆదేశాల మేరకు ఐదు ఎకరాల మేర అక్రమ నిర్మాణాలు, మట్టి నింపుదలను తొలగించారు. ఈ చర్యలతో చెరువు పరిరక్షణపై ప్రభుత్వం గట్టి సంకల్పంతో ముందుకు సాగుతోందన్న సంకేతాలు స్పష్టమయ్యాయి.

గోల్కొండ కోటలోని రాజవంశానికి ఒకప్పుడు తాగునీరు అందించిన దుర్గం చెరువు నేడు ఆక్రమణల దుర్గంధంతో కుంచించుకుపోయింది. ఒకప్పుడు నూట అరవై ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు ప్రస్తుతం నూట పదహారు ఎకరాలకు పరిమితమైంది. ఉత్తర దిశ తప్ప మిగిలిన మూడు వైపులా ఆక్రమణల బారిన పడింది. పంతొమ్మిది వందల డెబ్బై ఆరు నాటికే ఇరవై తొమ్మిది ఎకరాల మేర కబ్జా జరగగా, ఆ తర్వాత క్రమంగా చెరువు విస్తీర్ణం తగ్గుతూ వచ్చింది. జాతీయ దూరదర్శి కేంద్రం అందించిన శాటిలైట్ చిత్రాలు కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నాయి. మాధాపూర్ వైపు కొండలను తవ్వుతూ భవనాలు నిర్మించిన వారు దుర్గం చెరువును మట్టి డంపింగ్ యార్డుగా మార్చారని అధికారులు గుర్తించారు. పది నుంచి పదిహేను మీటర్ల మేర మట్టి నింపి క్రమంగా చెరువులోకి చొచ్చుకువచ్చి ఐదు ఎకరాల భూమిని ఆక్రమించారు.

## కలవరపెడుతున్న స్క్రబ్ టైఫస్ విస్తృతి

మొదటి పేజీ తరువాయి

2023లో 276, 2024లో 184, ఈ ఏడాది 99 కేసులు బయటపడ్డాయి. ఈ ఏడాది కేసుల తీవ్రతలో కాకినాడ (198), విశాఖపట్నం (158) జిల్లాలు రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. స్క్రబ్ టైఫస్‌ను సకాలంలో గుర్తిస్తే సమస్య ఉండదని అవగాహన కల్పిస్తున్నప్పటికీ.. తొలుత జ్వరాలకు వాడే సాధారణ మందులు వేసుకొని, పరిస్థితి చేయిదాటాక ఆసుపత్రుల్లో చేరుతుండటంతో ప్రాణాల మీదకు వస్తోంది. పరిసరాల అపరిశుభ్రత, జాగ్రత్తలపై అవగాహన లేమి సమస్యగా మారుతున్నాయిఅధ్యయనం దిశగా అడుగులుశుభ్రత లేమి, తేమ ఉన్న పొదలు, వ్యవసాయ ఆధారిత ప్రాంతాల్లో తేవీటి పురుగు (చిగ్గర్ మైట్) సంచారం ఎక్కువ. ఇది కొత్తగా పుట్టుకొచ్చిన కీటకం కాదని, ఏళ్లుగా సంచరిస్తున్నదేనని నిపుణులు చెబుతున్నా.. కీటకం ప్రమాదకరంగా రూపాంతరం చెందడం వెనుక కారణాలు అంతుచిక్కడం లేదు. దేశవ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు వస్తున్నా, ఏపీలోనే మరణాలు నమోదు కావడం కలవరపెడుతోంది. వ్యాధి పూర్వాపరాలపై లోతుగా అధ్యయనానికి, బ్యాక్టీరియాలో రకాలు గుర్తించడానికి జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్షలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఏటా ఏదో ఒక వ్యాధి, ప్రజారోగ్యానికి సవాలు విసిరే సమస్యలు వెలుగు చూస్తున్నందున వైద్య రంగంలో పలు విభాగాల నిపుణులను రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులుగా నియమించి వారి సూచనలతో పరిస్థితిని చక్కదిద్దుతోంది. తాజాగా అంటువ్యాధుల కట్టడికి జాతీయ వైద్యసంస్థలు, కీలక రంగాల నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేసింది.

## బంగ్లా మాజీ ప్రధాని ఖలీదా కన్నుమూత

మొదటి పేజీ తరువాయి

ఘర్షణా వైఖరి, మతతత్వ శక్తుల పట్ల మెతక వైఖరి, అవినీతి ఆరోపణలతో వివాదాస్పదురాలైనప్పటికీ బంగ్లాదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని విశ్లేషకులు పేర్కొంటున్నారు. లండన్‌లో ఆధునిక వైద్య చికిత్స పొందిన తర్వాత ఢాకా వచ్చిన ఖలీదా ఎవర్‌కేర్ ఆస్పత్రిలో తరచూ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆమె కుమారుడు తారిక్ రెహ్మాన్ 17 సంవత్సరాల పాటు స్వీయ ప్రవాస జీవితం అనంతరం డిసెంబరు 25న స్వదేశానికి తిరిగి చేరుకున్నారు. అయితే బంగ్లాదేశ్ ప్రధానిగా పదవిని చేపట్టిన తొలి మహిళ ఖలీదాయే కావడం విశేషం. 1960లో ఆమె జియావుర్ రెహ్మాన్‌ను వివాహం చేసు కున్నారు. ఆయన 1977లో దేశాధ్యక్షుడు అయ్యారు. 1981లో జరిగిన సైనిక కుట్రలో జియావుర్ హత్యకు గురైన తర్వాత క్రియాశీలక రాజకీయాలలోకి ఆమె ప్రవేశించారు. 1984లో బిఎన్‌పి ఛైర్‌పర్సన్ అయ్యారు. 1991–96, 2001–2006 మధ్య బంగ్లా దేశ్ ప్రధానిగా ఖలీదా వ్యవహరించారు. 2018లో అవినీతి ఆరోపణల కేసులో ఆమెకు జైలు శిక్ష పడింది. కోవిడ్ సమయంలో షరతులతో కూడిన బెయిలుపై విడుదలయ్యారు. ఆ తర్వాత ఆరోగ్య పరీక్షల నిమిత్తం తరచూ ఆసుపత్రికి వెళ్లి వస్తుండేవారు. ఈ ఏడాది ఆగస్టు 6న అధ్యక్షుడు మహ్మద్ షాబుద్దీన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 49 కింద తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించి ఆమెను శిక్ష నుంచి విముక్తి కల్పించారు.

## 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

న్యూఢిల్లీ, డిసెంబర్ 30: భారత్ ప్రపంచంలోనే నాలు గో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ప్రపంచ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో నాలుగో స్థానంలో ఉన్న జపాన్‌ను వెనక్కి నెట్టి భారత్ ఆ స్థానాన్ని కైవసం చేసుకుంది. భారత్ తద్వారా అమెరికా, చైనా, జర్మనీ తర్వాతి స్థానాన్ని పదిలపరుచుకున్నది. దీంతో జపాన్ ఐదో స్థానంతో సరిపెట్టుకో వాల్సి వచ్చింది. భారత్ 2030 నాటికి 7.3 ట్రిలియన్ డాలర్ల జీడీపీవో జర్మనిని కూడా అధిగమించి మూడోస్థానాన్ని దక్కించుకునే అవకాశం ఉందిభారత ప్రభుత్వం ఈ మేరకు మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేసిం ది. ప్రస్తుతం భారత జీడీపీ విలువ 4.18 ట్రిలియన్ డాల ర్లు. దేశ ఆర్థిక వ్యవస్థ ఇది గత ఆరు త్రైమాసికాల్లోనే అత్యధిక వృద్ధి కావడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య అనిశ్చితులు ఉన్నప్పటికీ భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్నదింగా దేశీయ వృద్ధి, పటి ష్టమైన ప్రపంచ ఆర్థిక సంస్థలైన వరల్డ్ బ్యాంక్, ఐఎం ఎఫ్ సైతం భారత ఆర్థికాభివృద్ధిపై సానుకూలంగా ఉన్నా యి. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉండటం, నిరుద్యోగిత తగ్గడం వంటి అంశాలు దేశానికి కలిసొచ్చాయి.

# జోష్.. హద్దు దాటొద్దు

హైదరాబాద్, : డిసెంబర్ 31వ తేదీ రాత్రి జరిగే సెలబ్రేషన్స్ కోసం భాగ్యనగరం ముస్తాబైంది. అయితే, జోష్ హద్దు దాటొద్దని, తాగి రోడ్డెక్కితే తాట తీస్తామంటూ డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. అదే విధంగా ప్రభుత్వం, మెట్రో అధికారులు కీలక ప్రకటనలు చేశా రు. పార్టీల నుంచి ఇళ్లకు వెళ్లే వారి కోసం మెట్రో వేళలను పొడిగించగా.మద్యం విక్రయాలు, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఎక్సుజ్, పోలీస్ శాఖలు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాయి. సాధారణ వైన్ షాపులు అర్ధరాత్రి 12 గంట ల వరకే తెరిచి ఉంటాయి. 12 దాటిన తర్వా త షాపులు తెరిచి ఉంచితే లైసెన్స్ రద్దుతో పాటు కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు. బార్లు, క్లబ్‌లు, స్టార్ హోటళ్లు, ప్రత్యేక అనుమతి పొందిన ఈవెంట్లలో మాత్రం రాత్రి 1 గంట వరకు మద్యం సరఫరా చేయడానికి అనుమతి ఇచ్చారు. మెట్రోలో ఇంటికి సేఫ్‌గా వెళ్లండివేడుకలు ముగించుకుని ఇంటికి వెళ్లే వారి సౌకర్యార్థం, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల బారిన పడకుండా ఉండేందుకు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ సర్వీసులను పొడిగించింది. సాధారణ రోజుల్లో రాత్రి 11 గంటలకే సర్వీసులు ముగుస్తాయి. కానీ డిసెంబర్ 31న రాత్రి 1 గంట వరకు రైళ్లు నడుస్తాయి. మియాపూర్, ఎల్బీనగర్, నాగోల్, రాయదుర్గం వంటి టెర్మినల్ స్టేషన్ల నుంచి చివరి రైలు రాత్రి 1 గంటకు బయలుదేరుతుందిఇవి గమ్యస్థానాలకు చేరేసరికి రాత్రి 2 గంటలు దాటుతుంది. తాగి వాహనాలు నడిపే బదులు మెట్రోలో సురక్షితంగా ప్రయాణించాలని ఎల్ అండ్ టీ అధికారులు సూచించారు. స్పష్టం చేశారు. స్టేషన్లు, రైళ్లలో అదనపు భద్రతా సిబ్బందిని, పోలీసులను మోహరిస్తున్నారురోడ్డెక్కితే ఖబడ్దార్.న్యూ ఇయర్ జోష్‌లో తాగి వాహనాలు నడిపితే జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందేనని ట్రాఫిక్ పోలీసులు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. డిసెంబర్ 31 రాత్రి నగరవ్యాప్తంగా వందలాది చోట్ల స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టనున్నారు. ప్రమాదాల నివారణకు రాత్రి 10 గంటల నుంచి నగరంలోని ప్రధాన ఫ్లఓవర్లను బేగంపేట, పంజాగుట్ట మినహా మూసివేస్తున్నట్లు పోలీసులు తెలిపారుపార్టీల కు వెళ్లే వారు సొంత వాహనాల కంటే క్యాబ్‌లు లేదా మెట్రోను ఆశ్రయించడం ఉత్తమమని సూచిం చారు. మొత్తానికి కొత్త సంవత్సర వేడుకలను ఆనందంగా జరుపుకోవాలే తప్ప.. అతిగా ప్రవర్తించి పోలీ సు కేసుల్లో ఇరుక్కోవద్దని అధికారులు నగరవాసులకు విజ్ఞప్తి చేశారు.

# మెస్రం వంశీయుల మహా పాదయాత్ర

మొదటి పేజీ తరువాయి

పాదయాత్ర ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలోని మురారి ఆలయంలో నాగోబా దేవుడికి ప్రత్యేక పూజ చేశారుగంగాజలం కలశానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మెస్రం వంశం పటే ల్ వెంకట్రావు, చిన్ను పటేల్, బాధిరావుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత గంగాజలం కోసం మహా పాద యాత్రకు శ్రీకా రం చుట్టారు. మంచిర్యాల జిల్లా జన్నారం మం డలంలోని కలమడుగు శివారులో ప్రవహించే గోదావరి నది నుంచి పవిత్ర గంగా జలాన్ని జనవరి 7న సేకరించుటకు నిర్ణయించారఇంద్రవెల్లి మీదుగా పాదయాత్రకేస్లాపూర్ నాగోబా ఆలయం నుంచి పాదయాత్రగా వెళ్లి, తిరిగి రావడం కలుపుకొని సుమారు 300 కిలోమీటర్లు మేర ప్రయాణిస్తా రు. ఈ యాత్ర ఇంద్రవెల్లి మండలం మీదుగా నార్నూర్, కుమ్రంభీం జిల్లాలోని జైనూర్, సిర్పూర్ (యు), లింగాపూర్ మండలాల మీదు గా మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇస్లాపూర్ మీదుగా నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలంలోని నర్సింగాపూర్ నుంచి జన్నారం మండలంలోని కలమడుగు శివారులోని గోదావరికి చేరే విధంగా పాదయాత్ర నిర్ణయించారుమంగళవారం ప్రారంభమైన మెస్రం వంశీయు ల పాదయాత్ర జనవరి 7వ తేదీకి గోదావరి నదికి చేరుకుంటుంది. అనంతరం పవిత్ర గంగా జలాన్ని సేకరించి ఆలయానికి తిరుగు పాదయాత్రను ప్రారంభిస్తారు. జనవరి 14వ తేదీ వరకు కేస్లాపూర్ సమీప ప్రాంతానికి చేరుకుంటారు. మూడు రోజులపాటు మర్రి చెట్ల కింద తమ సాంప్రదాయ పూజలు నిర్వహిస్తు అక్కడే బసచేస్తారు. అనంతరం 18వ తేదీన నాగోబాకు పవిత్ర గంగాజలంతో అభిషేకం చేయడంతో జాతర ప్రారంభమవుందిజాతరకు ఏర్పాట్లు చేయాఏర్పాట్లపై ఎస్పీ, టీడీఏపీవోతో కలెక్టర్ రాజర్షి షా సమీక్షకేస్లాపూర్ నాగోబా జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లోని నాగో బా దేవాలయం దర్బార్ సమావేశ మందిరంలో జాతర ముందస్తు ఏర్పాట్లపై ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మట్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా కలెక్టర్, ఎస్పీ, పీఓలు నాగోబా ఆలయంలో మెస్రం వంశీయుల తో కలిసి నాగోబాను దర్శించుకుని, పూజలు నిర్వహించారు అనంతరం జాతరప్రాంగ ణం, దర్బార్, కోనేరు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ.. జనవరి 18న మహా పూజతో నాగోబా జాతర ప్రారంభమవుతుందని తెలిపారు. భక్తులకులేకుండా చూడాలన్నారు. తదుపరి సమీక్షా సమావేశంలోగాఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారుఆలయ పరిసరాల్లో హైమాస్ట్ విద్యుత్ దీపాలు అమర్చాలని, ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్లు, తాగునీటి సౌక ర్యం, టాయిలెట్లు, అత్యవసర వసతులకు సంబంధించిన పనులను యుద్ధప్రా తిపదికన పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మట్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, శిక్షణ ఐపీఎస్ రాహుల్ పంత్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆంధ్రా రాస్తాకు టోల్ ఫ్రీ!

హైదరాబాద్, : సంక్రాంతి పండుగ దృష్ట్యా తెలంగా ణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. సం క్రాంతి ఆంధ్రప్రదేశ్‌లో అతిపెద్ద పండుగ అయినందున హైదరాబాద్ నుంచి భారీగా ప్రజలు ఏపీకి తరలివెళ్తారు. ఈ క్రమంలో హైదరాబాద్–విజయవాడ హైవేపై ట్రాఫిక్ తీవ్రంగా పెరుగుతుంది. దీంతో ప్రజల ఇబ్బందులను తగ్గించేందుకు టోల్ ప్లాజాల వద్ద ఉచితంగా ప్రయాణా నికి అనుమతివ్వాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందిఈ మేరకు మంగళవారం కేంద్రమంత్రి నితిన్ గడ్కరికీ తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లేఖ రాశారు. ప్రతి ఏడాది సంక్రాంతి సమయంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో భారీ గా వాహనాల రాకపోకలు జరుగుతాయని, ముఖ్యంగా జనవరి 13కు ముందే హైదరాబా ద్ నుంచి విజయవాడ వైపు ట్రాఫి క్ ఒక్క దిశగానే పెరుగుతుందని లేఖలో పేర్కొన్నారు. ట్రాఫిక్ పెరిగే నేపథ్యంలో టోల్ ఫీజు లేకుం డా ఉచిత ప్రయాణానికి అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారుకేంద్రం అనుమతించని పక్షం లో నామినల్ పేమెంట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ప్రభు త్వం స్పష్టం చేసింది. మంత్రి కోమటిరెడ్డి రాసిన లేఖలో పతంగి, కోర్లపహాడ్, చిలకల్లు టోల్ ప్లాజా వద్ద ఫీజు మినహాయించాలని ప్రస్తావించారు. ఈ ప్లాజా గుండా ప్రయాణించే వాహనాల్లో మెజార్టీ ఏపీకి చెందినవే ఉంటాయి. దీంతో ప్రభుత్వ నిర్ణయంపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. 200% వరకు ట్రాఫిక్ పెరుగుదపతంగి, కోర్లపహాడ్, చిలకల్లు టోల్ ప్లాజాల వద్ద గత డేటాను పరిశీలిస్తే, సం క్రాంతి సీజన్‌లో సాధారణ రోజులతో పోలి స్తే 200 శాతం వరకు ట్రాఫిక్ పెరుగుతుందని ప్రభుత్వం వెల్లడించింది. ఈ కారణంగా టోల్ ప్లాజాల వద్ద తీవ్రమైన ట్రాఫిక్ జామ్ లు, గంటల తరబడి ఆలస్యాలు ఏర్పడుతున్నాయని తెలిపింది. రోడ్డు పనులు, బాటిల్ నెక్స్‌తో మరింత ఇబ్బంది ఇప్పటికే రహదారిపై కొనసాగుతున్న పనులు, జంక్షన్లు, జనావాస ప్రాంతాల కారణంగా బాటిల్‌నెక్స్ ఏర్పడి ట్రాఫిక్ మరింత స్థంభిస్తోందని లేఖలో వివరించారుఈ పరిస్థితుల్లో ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌హెచ్‌ఏఐ, మోర్త్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేస్తోంది అని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని జనవరి 9 నుంచి 14 వరకు హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు, జనవరి 16 నుంచి 18 వరకు విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు టోల్ వసూ ళు నిలిపివేసి టోల్ ఫ్రీ ప్రయాణానికి అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని కోరారఈ ప్రతి పాదన అమలైతే లక్షలాది మంది ప్రయాణికులకు సమయం, ఇంధనం ఆదా అవడమే కాకుండా, రోడ్డు ప్రమాదాల ప్రమాదం కూడా తగ్గుతుందని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయపడింది. సంక్రాంతి వేళ కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేసిందివాహనాలు.. వసూళు ..సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి విజయవాడ, విజయవాడ నుంచి హైదరాబాద్ రహదారిపై టోల్ ప్లాజాల వాహనాలు, ఫీజులు గమనిస్తే.. 2023లో జనవరి 9వ తేదీ నుంచి 14వ తేదీ వరకు, 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు పతంగి టోల్‌ప్లాజా వద్ద 3,98,780 వాహనాలకు గానూ రూ. 5,06,64,500, కోర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద 2,69,645 వాహనాలకు గానూ రూ. 4,71,73,260, చిలకల్లు టోల్ ప్లాజా వద్ద 1,95,967 వాహనాలకు గానూ రూ. 3,05,65,895 వసూలు అయ్యాయని గణాంకాలు చెబుతున్నాయిఅదే విధంగా 2024లో పతంగి వద్ద 4,27,560 వాహనాలకు గానూ రూ. 4,71,14,025, కోర్లపహాడ్ వద్ద 2,92,891 వాహనాలకు గానూ రూ. 5,63,81,980, చిలకల్లు వద్ద 2,08,425 వాహనాలకు గానూ రూ. 3,10,18,825, 2025లో పతంగి వద్ద 4,86,272 వాహనాలకు గానూ రూ. 6,57,05,415, కోర్లపహాడ్ వద్ద 3,10,446 వాహనాలకు గానూ రూ. 6,12,59,135, చిలకల్లు వద్ద 2,33,848 వాహనాలకు గానూ రూ. 3,43,95,530 వసూలు అయ్యాయి. మొత్తంగా 2023లో మూడు ప్లాజా వద్ద కలిపి రూ. 12.84 కోట్లు, 2024లో రూ. 13.45 కోట్లు, 2025లో రూ. 16.13 కోట్లు ఫీజుల రూపంలో వసూలు అయ్యాయిఏపీ మెప్పు పొందేందుకేనా?సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై టోల్ ఫ్రీ ప్రయాణానికి అనుమతి కోరుతూ, టోల్ వసూళ్ల భారం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడంపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నిర్ణయం తెలంగాణ ప్రజల ప్రయోజనాలకంటే ఆంధ్రప్రదేశ్ ప్రజల మెప్పు పొందేందుకే తీసుకున్నదా? అనే ప్రశ్నలు సామాన్యుల నుంచి వినిపిస్తున్నాయి. టోల్ ఫ్రీ అమలైతే ఎక్కువ లాభం ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే వాహనదారులకే చేకూరుతుందని, అయితే టోల్ ప్లాజాల నష్టాన్ని తెలంగాణ ఖజానా భరించాల్సి వస్తుందని విమర్శకులు అంటున్నారుఇప్పటికే ఆర్థిక ఒత్తిడిలో ఉన్న రాష్ట్రం ఇలాంటి నిర్ణయంతో మరింత భారం మోస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంక్రాంతి వేళ టోల్ ఫ్రీ నిర్ణయాన్ని ప్రజలు స్వాగతించినప్పటికీ, దీని వెనుక రాజకీయ లెక్కలు దాగి ఉన్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెండు రాష్ట్రాల ప్రజల్లో సానుకూలత పొందాలన్న ప్రయత్నంలో తెలంగాణ ప్రయోజనాలు పక్కనపడ్డాయన్న వాదన ముందుకు వస్తోంది.

# గుడ్ గవర్నెన్స్ నుంచిస్మార్ట్ గవర్నెన్స్‌కు

మొదటి పేజీ తరువాయి

ప్రతీ రోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందేనని, ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిం చాలన్నారు. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి కాపాడుకోవాలని ఆదేశించారు. డీజిల్' స్థానంలో ఈవీ వెహికిల్స్‌క్యూర్ పరిధిలో డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో ఈవీ వెహికిల్స్‌ను తీసుకురావాలని నిర్ణయించినట్లు సీఎం చెప్పారు. సిటీ లో కాలుష్య నియంత్రణకు అవసరమైన పూర్తిస్థాయి ప్రక్షాళన తీసు కుంటున్నామని, చెరువులు, నాలాలు, చెత్త డంపింగ్ ఏరియాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయా లన్నారు. నెలకు మూడు రోజులు శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించడానికి వీల్లేదు.. రోడ్లపై గుంతలు కనిపిం చొద్దని ఆదేశించారుజనన మరణ ధ్రువీకరణ, ట్రేడ్ లైసెన్సులు, ఇతర ధ్రువ పత్రాల జారీకి టెక్నాలజీని ఉపయోగించుకోవాలని, టెక్నాలజీని ఉపయోగించి ప్రజలకు పారదర్శక సేవలు అందిం చాలని సూచించారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, అపార్ట్ మెంట్ అసోసియేషన్‌లతో కమ్యూనికేషన్ ఉండేలా చూసుకోవాలన్నారు. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలని తెలిపారుహైడ్రా, జీహెచ్ఎంసీ, వాట ర్ వర్క్స్ విభాగాలు నాలాల పూడిక తీత పనులు జనవరి నుంచి మొదలు పెట్టాలని, వీధి దీపాలు సరిపడా ఉండేలా చూసుకో వాలన్నారు. క్యూర్ ఏరియాలో విభాగాల అధికారులను సమన్వ యం చేసే బాధ్యత స్పెషల్ సీఎస్ చూసుకుంటారన్నారు. దోమ ల నివారణ, అంటువ్యాధులు ప్రబలకుండా జోనల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని, ప్రతీ పది రోజులకోసారి గార్బేజ్ క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ఎక్కడ సమస్య తలెత్తినా పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నంబర్‌కు వీలైనంత స్పీడ్‌గా రెస్పాన్స్ కావాలని ఆదేశించారు.

# నేత్రపర్వం..ఉత్తర ద్వార దర్శనం

మొదటి పేజీ తరువాయి

వైకుంఠ ద్వారంలో స్వామివారు దర్శనమిచ్చారు. 5 గంటల సమయంలో భక్తుల నోట.. శ్రీరామ నామస్మరణ మిన్నంటుతుండగా.. జయజయధ్వానాల మధ్య ఉత్తర ద్వారం తలుపులు తెరుచుకున్నాయి. వైకుంఠాన్ని తలపించేలా సాంబ్రాణి ధూపదీపాల మధ్య శ్రీ సీతారామచంద్రులు వేంచేశారు. గరుడారూఢుడై శ్రీరాముడు, గజ వాహనంపై సీతమ్మ, హనుమద్వాహనంపై లక్ష్మణస్వామి కొలువుదీరారు. భద్రాద్రిలో వైకుంఠ ద్వారం తెరుస్తున్న అర్చకులు, ఆలయ సిబ్బందితిరుమలేశు ని సేవలో సుప్రీం, హైకోర్టు న్యాయమూర్తులుశ్రీవారి ఆలయం ఎదుట కుటుంబసభ్యులతో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమాంవైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్‌కుమార్, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పుల్లా కార్తిక్, జస్టిస్ సూరేపల్లి నంద, జస్టిస్ వి.రామకృష్ణారెడ్డి, జస్టిస్ ఈవీ వేణుగోపాల్, జస్టిస్ జె.శ్రీదేవి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారఆలయం ఎదుట హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తిక్ కుటుంబంజస్టిస్ సూరేపల్లి నంద కుటుంబం జస్టిస్ వి.రామకృష్ణారెడ్డి కుటుంబకుటుంబ సభ్యులతో జస్టిస్ ఈవీ వేణుగోపాల్‌జస్టిస్ జె.శ్రీదేవి దంపతులశ్రీవారిని దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌ఆలయం ఎదుట స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమాంవైకుంఠ ఏకాదశి సందర్భంగా పలువురు ప్రముఖులు మంగళవారం తెల్లవారుజామున వీఐపీ బ్రేక్ సమయంలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎంపీలు రఘునందన్ రావు, ఆర్.కృష్ణయ్య, నేతలు మల్లారెడ్డి, కడియం శ్రీహరి సినీనటులు రాజేంద్రప్రసాద్, నారా రోహిత్, శ్రీలీల, సినీ నిర్మాత బండ్ల గణేష్, క్రికెటర్లు తిలక్‌వర్మ, సూర్యకుమార్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామిని దర్శించుకున్నారుఢిల్లీ గోల్‌మార్కెట్‌లో ఉన్న శ్రీవేంకటేశ్వర స్వామివారిని మంగళవారం తెలంగాణ భాజపా అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు తదితరులు దర్శించుకున్నారు.

### వైకుంఠ ఏకాదశి..

### తెలుగు రాష్ట్రాల్లో ఆలయాల వద్ద భక్తుల రద్దీ

వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని ఆలయాల్లో రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచే భక్తులు శ్రీమహా విష్ణువు దర్శనానికి తరలివస్తున్నారు. ఉత్తర ద్వార దర్శనాలు చేసుకుంటున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో తెల్లవారుజామునే ఉత్తర ద్వారాన్ని తెరిచారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకుంటున్నారు. విజయవాడ కనకదుర్గ ఆలయం, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో ఘనంగా వైకుంఠ ద్వార దర్శనం వేడుక ప్రారంభమైంది. ఉత్తర ద్వార దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. గరుడ వాహనంపై శ్రీరామచంద్రస్వామి వారు, గజ వాహనంపై సీతమ్మ, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి దర్శనమిచ్చారు.

### భద్రాచలంలో..

విశాఖ జిల్లా సింహాచలం పుణ్యక్షేత్రంలో ఉత్తర ద్వార దర్శనం వైభవోపేతంగా ప్రారంభమైంది. సింహాద్రి నాథుడు వైకుంఠ నారాయణుడి అలంకరణలో భక్తులను అనుగ్రహిస్తున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు తొలి దర్శనం చేసుకున్నారు. అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ పి.గణబాబు స్వామి వారిని దర్శించుకున్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా పకడ్బందీగా యూరియా పంపిణీ చేయాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్,ప్రతినిధి,డిసెంబర్.30,తరంగాలు:జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా యూరియా పంపిణీ కార్యక్రమాలు కొనసాగించాలని, రైతుల అవసరాలకు అనుగుణంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా అదనపు యూరియా అమ్మకాల కొనుగోళ్ల కేంద్రాలను ఏర్పాటు చేయుటకు వెంటనే అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్,సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులతో యూరియా పంపిణీ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేనందున పకడ్బందీగా రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ కార్యక్రమాలను కొనసాగించాలని, ప్రభుత్వ,ప్రైవేటు కొనుగోళ్ల కేంద్రాలలో నిత్యం స్టాకును తనిఖీ చేస్తూ రైతుల అవసరాలకు అనుగుణంగా ముందస్తుగా సమాచారం అందించి యూరియాను సరఫరా చేయాలని అన్నారు.జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలు, ఓడిఎస్సి, హెచ్వైడి సొసైటీ,ప్రైవేటు రిటైల్ సెంటర్స్ ద్వారా కూడా రైతులకు యూరియా అందుబాటులో ఉన్నందున అందుకు అనుగుణంగా ప్రత్యేక కార్యా చరణ ప్రణాళిక ప్రకారం అధికారులు ముందుకు సాగాలన్నారు. ఇప్పటికే ఈరోజు అన్ని కేంద్రాల ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగిందని ప్రత్యేక అధికారులు వ్యవసాయ శాఖ రెవెన్యూ పోలీస్ సహకార శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయడం జరిగిందన్నారు, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, మాట్లాడుతూ పూర్తి సహాయ, సహకారాలు అందిస్తూ ముందుకు సాగుతుందని, కొనుగోళ్ల కేంద్రాల వద్దకు సూచించబడిన యూరియా పంపిణీ చేయబడే రైతులను మాత్రమే వరుస క్రమంలో పంపే విధంగా ముందస్తు సమాచారం అందించాలని, తద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా అమ్మకాలు కొనసాగుతాయని అన్నారు.కేంద్రాల వద్ద పక్కాగా క్యూ లైన్ లను, టెంట్లు, త్రాగునీరు, చైర్స్ ఏర్పాటు చేయాలని,అన్ని శాఖల సమన్వయంతో యూరియా పంపిణీ చేయాలని, యూరియా కృత్రిమ కొరత తప్పుడు ప్రచారాలు సృష్టించవద్దని తెలిపారు.ఈ సమావేశంలో తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డీఎస్పీ తిరుపతిరావు, ఏడీఏలు శ్రీనివాసరావు ,మురళి, విజయ్ చందర్, తదితరులు పాల్గొన్నారు

## నూతన సంవత్సర వేడుకలలో డీజేలకు అనుమతి లేదు

**సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్**



పర్వతగిరి, తరంగాలు (డిసెంబర్ 30): నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా ఏలాంటి డీజే లకు అనుమతి లేదనీ, కావున ప్రజలు గమనించి,నిబంధనలు పాటించాలని,ఎవరైనా నిబంధనలు అతిక్రమించి డీజే లు నిర్వహించినట్లయితే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోబడునని పర్వతగిరి సబ్ ఇన్స్పెక్టర్ భోగం ప్రవీణ్ కుమార్ పత్రికా ప్రకటనలో ప్రజలకు తెలియజేశారు.డిసెంబర్ 31 మరియు జనవరి 1 రోజులలో పర్వతగిరి మండలం అంతటా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ,పోలీస్ బందోబస్ ఏర్పాటు చేయడం జరిగిందని ,ప్రజలు ఎవరు కూడా 31 డిసెంబర్ రాత్రి రోడ్లపై కేక్ కటింగ్ గాని,బైకుల మీద ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేయకూడదని,ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పాటించాలన్నారు.డిసెంబర్ 31 అనేది ప్రతి సంవత్సరం వస్తుందనీ,జీవితం కోల్పోతే మళ్లీ తిరిగి రాదనీ,ముఖ్యంగా యువత ఒక్కరోజు ఆనందం గురించి జీవితాన్ని పణంగా పెట్టడం మంచిది కాదనీ యువతకు పిలుపునిచ్చారు.మద్యం సేవించి వాహనాలు నడపడం,రోడ్లపైన క్రాకర్స్ బాంబులు కాల్చడం చట్టరీత్యా నేరం కావున అందరూ చట్టానికి లోబడి ఉండాలని అన్నారు.చైనా మాంజా వలన ప్రమాదాలు జరగడం వల్ల,చైనా మాంజా వినియోగించకూడదనీ,ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆర్ఓబి, వీధిలైట్లను పట్టించుకోని అధికారులు



కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్.30, తరంగాలు:ఆర్ఓబి, వీధిలైట్లు వెలగడం లేదని వాటిని మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని మంద భాస్కర్ అన్నారు. మంగళవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ఓబి, వీధి లైట్లను సిపిఐ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీగా ఏర్పడినప్పటికి సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. ఆర్ఓబి పై లైట్లు వెలగకపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయ ని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న విలీన గ్రామాలలో వీధిలైట్లు లేక గ్రామాలు కారు చీకట్లో కమ్ముకొని ఉంటున్నాయని అన్నారు. రాత్రి వేళల్లో ప్రజలు బయటకు రావాలంటే భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. రాత్రి వేళలో వీధుల వెంట విష పురుగులు సంచరిస్తుంటే ప్రజలు జంకుతున్నారని అన్నారు. ప్రయాణికుల, ప్రజల ప్రాణాలు అంటే మున్సిపాలి అధికారులకు లెక్క లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం వందల కోట్లు కేటాయించామని ప్రభుత్వం లెక్కలు చెప్తుంటే, ఆ నిధులు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. సంత లో ఏర్పాటు చేసిన లైట్లు సంత లేని రోజు లలో కూడా వెలగడం వలన ప్రజాధనం దుర్వినియోగం అవుతుందన్నారు. సంతకు ఇస్తున్న ప్రాధాన్యత ప్రయాణికుల, ప్రజల సౌకర్యార్థం ఆర్ఓబి, వీధిలైట్లకు ఇవ్వడం లేదని విమర్శించారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు మొద్దు నిద్ర వీడి తక్షణమే ఆర్ఓబి, మున్సిపాలిటీ వీలిన గ్రామాలలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, ఆర్ఓబి వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

## బానోత్ రాము పార్థివదేహాని కి నివాళులర్పించి అల్లం నాగేశ్వర్ రావు..



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,డిసెంబర్.30, తరంగాలు: మంగళవారం కేసముద్రం మున్సిపాలిటీ బడి తండా కి చెందిన బానోత్ రాము,సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల లేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,వారితోపాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండి అయూబ్ ఖాన్,చింతకుంట్ల యాదగిరి, బానోత్ బాలు నాయక్,మాజీ ఉప్పసర్పంచ్ రఫీ,రాజేష్, బానోత్ సక్రు, తదితరులు ఉన్నారు.

## మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోకండి

**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా" శబరీష్.**



మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్.30,తరంగాలు: డిసెంబర్ 31, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు ప్రజలు సహకరించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు. ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు.డిసెంబర్ 31, జనవరి 1 తేదీల్లో ఎలాంటి డీజే కార్యక్రమాలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్షార్హులవుతారని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.రోడ్లపై కేకలు వేయడం, ఓవర్ స్పీడ్‌తో వాహనాలు నడపడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రోడ్లపై క్రాకర్స్ కాల్చడం కేకులు కట్ చేయడం నిషేధమని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.మద్యం మత్తులో అసభ్యంగా ప్రవర్తించడాన్ని సహించబోమని, ముఖ్యంగా మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాలని ఎస్పీ హెచ్చరించారు.డిసెంబర్ 31 ప్రతి సంవత్సరం వస్తుంది కానీ ప్రాణం ఒక్కటే" అని గుర్తు చేస్తూ, ప్రజలు బాధ్యతాయుతంగా ప్రవర్తించి పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ డా. శబరీష్ కోరారు.ఈ సందర్భంగా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, మీడియా మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సీతారాములవారికి పంచామృతాభిషేకం అలంకరణ



సంగెం డిసెంబర్ 30 తరంగాలుమండలం లోని గుంటూరు పల్లి గ్రామానికి చెందినశ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం నందు మంగళవారం నాడు వైకుంఠ ఏకాదశి తిరస్కరించుకొని ఆలయంలో ఉదయమే సీతారాములకు సుప్రభాత సేవ పంచామృతాభిషేకం అలంకరణ బ్రహ్మశ్రీ కోడగండ్ల శ్రీనివాస్ అయ్యగారి చేతుల మీదిగా అంగరంగ వైభవంగా జరిగినది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందిమల్ల శ్రీకాంత్ దంపతులు, ఉప సర్పంచ్ దండా నరేష్ దంపతులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావొద్దు



**కేసముద్రం మండల రైతు భరోసా పోర్టల్ నుంచి రైతుల లిస్టులు 5351 పంపిణీ**

**కేసముద్రం మండల ప్రత్యేక అధికారి డి.ఆర్.డి.ఓ మధుసూదన్**

కేసముద్రం,మహబూబాబాద్,ప్రతినిధి,డిసెంబర్.31, తరంగాలు: మంగళవారం కేసముద్రం మండలంలో రెండు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మరియు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలు, ప్రైవేటు డీలర్ల ద్వారా కేసముద్రం మండల రైతులకు గ్రామాల వారిగా రైతు భరోసా పోర్టల్ నుంచి రైతుల లిస్టులు ఒకరోజు ముందు గ్రామాలకు పంపించి మంగళవారం సుమారు 5351 బస్తాలను రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పంపిణీ చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి కేసముద్రం మండల ప్రత్యేక అధికారి మరియు డి ఆర్ డి ఓ మధుసూదన్,వివిధ యూరియా పంపిణి సెంటర్లను కేసముద్రం తాహసిల్దార్ మరియు మండల వ్యవసాయ అధికారి కేసముద్రం గారితో కలిసి పంపిణీ విధానాన్ని పరిశీలించడం జరిగింది.మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ రైతులు ఎవరు యూరియా కోసం ఆందోళన చెందవద్దని మండలానికి కావలసినటువంటి యూరియా రైతులకు విడతలవారీగా తెప్పించి పంపిణీ చేయడం జరుగుతుందని కావున రైతులు ఎవరు అధైర్య పడవద్దని వారు సూచించారు.అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా యూరియా డిస్ట్రిబ్యూషన్ యాప్ ద్వారా పంపిణీ చేసే విధానంలో రెండో విడతలో ఉన్నందున త్వరలో యాప్ అందుబాటులోకి వస్తుందందున కేసముద్రం మండలంలోని ప్రతి రైతు గూగుల్ ప్లే స్టోర్ నుండి యూరియా బుకింగ్ యాప్ ను ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని అప్డేట్ చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ కేసముద్రం జి వివేక్, మండల వ్యవసాధికారి బి వెంకన్న, పోలీసు శాఖ సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవోలు వ్యవసాయ విస్తరణ అధికారులు జిపిఓ లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో**

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు



చెన్నారావుపేట డిసెంబర్ 30 తరంగాలు

చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో మంగళవారం వైకుంఠ ఏకాదశమి సందర్భంగా గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి ముక్కోటి దేవతలు శ్రీమహావిష్ణువును దర్శించుకునే ఈ మహా పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు శివకృష్ణ చార్యులు స్వామివారికి పాలాభిషేకం, హోమ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మైదం రాకేష్ దంపతులు, ఉప సర్పంచ్ మండల నరసింహ రాములు, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి పర్వదినం.. వైకుంఠనాథుని దర్శనం.



**భక్తులతో కిక్కిరిసిన వెంకటేశ్వర ఆలయం..**

కేసముద్రం,మహబూబాబాద్,ప్రతినిధి,డిసెంబర్.30,తరంగాలు: వైకుంఠ ఏకాదశి శుభ పర్వదినమున వైకుంఠనాథుడి ఉత్తర ద్వారా దర్శనం ద్వారా భక్తులు దర్శించుకున్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధి అమీనాపురం గ్రామంలో మంగళవారం శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవాలయంలో స్వామివారు ఉత్తర ద్వారా దర్శనంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వైకుంఠనాథుడి కి ఆలయ అర్చకులు వినయ్ మిశ్రా సూర్యోదయానికి పూర్వమే స్వామివారికి అలంకరణలు గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ, ఎస్సై క్రాంతి కిరణ్, సెకండ్ ఎస్ఐ నరేష్, స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వోలం మురళి, బచ్చు పరమేశ్వర్, కొయ్య గురి యాకోబ్ రెడ్డి, అంబటి మహేందర్ రెడ్డి, బాణాల నాగరాజు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోని మోటార్ ను ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు

జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 30,(తరంగాలు):మండలకేంద్రం లోని మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాల జఫర్గడ్ పిల్లలసౌకర్యార్థం నిర్మించినటువంటి నీళ్ళ సంపులోని లోపలి మోటారు ఆదివారం సాయంత్రం పాఠశాలకు తాళం వేసినప్పుడు ఉంది. తిరిగి సోమవారం ఉదయం పాఠశాల కు తెరిచి చూసే వరకు నీళ్ళ సంపులోని మోటార్ ను పైపు కట్ చేసి దొంగిలించినారని హెడ్ మాస్టర్ భాస్కర్ తెలిపారు.అలాగే దోగిలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని పోలీసులకు పిర్యాదు చేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
బుధవారం 31 డిసెంబర్ 2025

# ఎన్నారై బీఆర్ఎస్ యూకే విభాగం 15వ వార్షికోత్సవం

**- కేసీఆర్, కేటీఆర్‌లకు శుభాకాంక్షలు తెలిపిన ఎన్నారై బీఆర్ఎస్ నేతలు**

**- కేక్ కట్ చేసి అభినందనలు తెలిపిన కేటీఆర్**

**- ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని కేసీఆర్ సూచన**





హైదరాబాద్, డిసెంబర్ 30 తరంగాలు::

ఎన్నారై బీఆర్ఎస్ యూకే విభాగం 15వ వార్షికోత్సవం సందర్భంగా ఆ విభాగం అధ్యక్షుడు నవీన్ రెడ్డి నేతృత్వంలోని బృందం హైదరాబాద్‌లో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరియు కల్వకుంట్ల తారక రామారావులను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేక్ కట్ చేసి ఎన్నారై బీఆర్ఎస్ యూకే విభాగానికి శుభాకాంక్షలు తెలిపారు. విదేశాల్లో ఉంటూనే పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న తీరును ఆయన ప్రశంసించారు. తర్వాత ఎన్నారై బీఆర్ఎస్ యూకే నేతలు పార్టీ అధినేత కేసీఆర్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి లండన్ వేదికగా ఎన్నారై బీఆర్ఎస్ యూకే విభాగం నిర్వహించిన పోరాటాన్ని ఎప్పటికీ మరవలేమని కేసీఆర్ పేర్కొన్నారు. అన్ని సందర్భాల్లో పార్టీ గొంతుకగా నిలుస్తూ ఖండాంతరాల్లో నిరంతరం పనిచేస్తున్న మీ కృషి ప్రశంసనీయమని తెలిపారు. అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని, తెలంగాణ ప్రజలకు అండదండలుగా ఉంటూ ప్రభుత్వంపై పోరాటం కొనసాగించాలని దిశానిర్దేశం చేశారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేస్తూ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్, కేటీఆర్‌ల నాయకత్వంలో గులాబీ జెండా మోసే అవకాశం కల్పించినందుకు ఎప్పటికీ కృతజ్ఞులమని తెలిపారు. దూరంగా ఉన్నా పార్టీ కోసం పని చేసే అవకాశం తమకు గర్వకారణమన్నారు. 15 ఏళ్లుగా తమ బృందాన్ని ప్రోత్సహించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ప్రజలు, వివిధ ప్రవాస సంస్థలు, మీడియా సంస్థలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా అదే స్ఫూర్తితో పనిచేస్తూ కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసే వరకు అవిశ్రాంతంగా శ్రమిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి, గ్లోబల్ కో-ఆర్డినేటర్ మహేష్ బిగాల, అడ్వైసరీ బోర్డు చైర్మన్ సిక్కా చంద్రశేఖర్ గౌడ్, ఉపాధ్యక్షుడు సతీష్ రెడ్డి గొట్టెముక్కల, కార్యదర్శి రవి ప్రదీప్ పులుసు తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 30 తరంగాలు : నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ... డిసెంబర్ 31 రాత్రి జాతీయ రహదారి, ప్రధాన రహదారులపై వేడుకలు నిషేధించబడ్డాయని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనాలను నడపవద్దని, మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై తల్లిదండ్రులను క్షోభకు గురిచేయవద్దన్నారు. మద్యం దుకాణదారులు నిర్ణీత సమయం వరకే విక్రయాలు చేయాలన్నారు. అర్ధరాత్రి గుంపులు గుంపులుగా తిరుగుతూ.. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకునేలా



స్నేహపూర్వక వాతావరణంలో శుభాకాంక్షలు తెలుపుకోవాలని విద్యార్థులు, యువతకు సూచించారు. మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్ ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపడతాయని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ట్రాఫిక్, టాస్క్ ఫోర్స్, షీ టీమ్స్, పెట్రోలింగ్ బృందాలు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తాయని తెలిపారు. డీజేలకు అనుమతి లేదని, బాణసంచా కాల్చడంపై నిషేధం ఉంటుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు చేపడతామని, డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. బార్లు, వైన్ షాపులు నిర్దేశిత సమయానికి మూసివేయాలని, మైనర్లకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రెస్టారెంట్లు, షాపుల పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. అసభ్యకర డాన్స్ కార్యక్రమాలు నిర్వహించరాదని హెచ్చరించారు. డ్రంకెన్ అండ్ డ్రైవింగ్ పరీక్షలు కట్టుదిట్టంగా అమలు చేస్తామని, మైనర్లకు వాహనాలు ఇచ్చే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్ధరాత్రి యువకులు నిర్లక్ష్యంగా అధిక వేగంతో వాహనాలు నడపకుండా, బైక్ రేసులు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు కొనసాగుతుందన్నారు.

**గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం**

# వారి సేవలు మరువలేనివి

**ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ**




ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 30 తరంగాలు : ఖమ్మం : ఖమ్మం ఎంబి గార్డెన్ లో ఖమ్మం గ్రేస్ సర్వీస్ సొసైటీ సేవలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నటువంటి ఖమ్మం నగర మేయర్ పునుకోల్ల నీరజ మాట్లాడుతూ.. ఖమ్మం గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి సేవలు మరువలేనివ ని ఖమ్మం నగర నీరజ అన్నారు. వారు ఎన్నో సంవత్సరాల నుండి పేదలకు,అలాగే చర్చి ఫాదర్లకు సహాయం చేస్తున్నారని, వారు సేవలు వారి సహాయం మరవలేనివన్నారు. ఇవే కాకుండా వారు ఇంకా ఎన్నెన్నో సేవలు చేయాలని బిషప్ జాకోబ్ ని అభినందించారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు రెవ: డాక్టర్ : బిషప్ జాకోబ్ మాట్లాడుతూ... దేవుని మహా కృప మాకు తోడుగా ఉన్నంతకాలం మేము ఈ సేవలు చేస్తూనే ఉంటామని అన్నారు. దేవుని మహా కృపను బట్టి మా గ్రేస్ హాస్పిటల్ లో కూడా మేలైన వైద్యం సేవలు అందించగలుగుతున్నాము. ఈ కార్యక్రమంలో సుమారుగా 400 మంది చర్చి ఫాదర్ లకు నిత్యవసల సరుకులు,దుప్పట్లు,బ్లాంకెట్స్, అందించారు. ఈ సంవత్సరం ఆంధ్ర తెలంగాణలో కలిపి 2000 వేల మందికి కుష్టు రోగులకు, విడోస్కో సహాయాన్ని అందించాలని సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ పునుకొల్లు నీరజ, లేదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లా మైనారిటీ ఆఫీసర్ మహమ్మద్ ముజాహిద్, ఖమ్మంలో ఉన్న ఏడు పాస్టర్స్ ఫెలోషిప్ల ప్రెసిడెంట్లు, క్రైస్తవ పెద్దలు, కార్పొరేటర్ తోట రామారావు, తదితరులు పాల్గొన్నారు.

**కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు మండల ప్రజలకు పోలీసు విజ్ఞప్తి**

**నూతన సంవత్సర వేడుకల్లో పోలీసు సూచనలు తప్పనిసరి**

**ఉల్లంఘిస్తే కఠిన చర్యలు కేసముద్రం సీఐ. సత్యనారాయణ**



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్. 30, తరంగాలు:31స్ట్ డిసెంబర్ వేడుకలు, న్యూ ఇయర్ వేడుకలలో భాగంగా ఎలాంటి డీజేలకు అనుమతి లేదు..ప్రజలు గమనించి సహకరించగలరనీ కేసముద్రం సీఐ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈసందర్బంగా ఓ ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే లు నిర్వహించినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడును. మద్యం సేవించి వాహనాలు నడపరాదు డిసెంబర్ 31, జనవరి 1 రోజులలో కేసముద్రం సర్కిల్ పరిధిలో అంతట డ్రంక్ అండ్ డ్రైవరు నిర్వహిస్తూ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రజలు ఎవరూ కూడా 31 డిసెంబర్ రాత్రి రోడ్లమీద కేకులు కట్ చేయడం గానీ, బైకుల మీద ఓవర్ స్పీడ్ తో వెహికల్స్ నడపడం గాని చేయరాదు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలి. రోడ్లపైన క్రాకర్స్ కాల్చడం వంటివి చేయరాదు డిసెంబర్ 31 అనేది ప్రతి సంవత్సరం వస్తుంది కానీ జీవితం కోల్పోతే మళ్ళీ రాదు . కావున అందరూ గమనించగలరు. ముఖ్యంగా యువత ఒక్కరోజు ఆనందం గురించి జీవితాన్నిపణంగా పెట్టకండి. డిసెంబర్ 31 న కేసముద్రం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి రోడ్ రాత్రి 11 గంటల తరువాత మూసి వేయబడును, త్రాగి ఎవరు ఆక్సిడెంట్ బారినపడకుండ ఉండేందుకు ప్రజలు గమనించగలరు. త్రాగిన మత్తులో ఎవరు ఇతరులతో ఆమర్యాదగ ప్రవర్తించాకూడదు. ముఖ్య%శీ% గా ఆడవారిపట్ల గౌరవం గా ఉండాలనీ తెలిపారు. అదేవిధంగా చైనా మాంజా ఉపయోగించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాటిని నిషేధించడం జరిగింది. కావున చైనా మాంజా వినియోగించకూడదు అలాగే ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి. నిబందనలు పటించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొన బడతాయని సీఐ హెచ్చరించారు.

# భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 30,(తరంగాలు):ఏకాదశి పర్వ దిన సందర్భంగా భక్తుల తాకిడితో ఆలయాలు కిటకిటలాడాయి. ప్రతి ఏటా ఆషాడమాసంలో వచ్చె ఏకాదశికి హిందూ మతంలో అత్యంత ప్రత్యేకత ఉంది. ఈ రోజు నుండి వైకుంఠ వాసుడైన మహావిష్ణువు నాలుగు నెలల పాటు యోగ నిద్రలోకి వెళ్ళుతాడని భక్తుల నమ్మకం. ఈ రోజున భక్తులు ముఖ్యంగా విష్ణు ఆలయాలను సందర్శించి శ్రీహరిని భక్తితో కొలుస్తారుఈ రోజున భగవంతున్ని స్మరిస్తూ ఉపవాసం ఉంటే మంచిదని భక్తుల నమ్మకం. ఈ ఏకాదశినే తొలి ఏకాదశి అని కూడా అంటారు హిందువులు జరుపుకునే పండుగలు ఏకాదశి తర్వాతనే ప్రారంభం అవుతాయని పండితులు తెలిపారు. అదేవిధంగా ఆర్యవైశ్య సంఘం మహిళలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నూతన పాలకవర్గానికి అభినందనలు

**కాచికల్ అభివృద్ధికి కృషి చేయాలి**

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఇడపాక రమేష్**



నెల్లికుదురు డిసెంబర్ 30 తరంగాలు. కాచికల్ గ్రామపంచాయతీ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ ఇట్టే లీలా దేవేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ తాతరబోయిన కుమారస్వామి, వార్డు సభ్యులు ఇడపాక ముత్తయ్య, గట్టు ఉపేందర్ లను కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఇడపాక రమేష్ శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన పాలకవర్గం సమన్వయంతో పనిచేస్తూ కాచికల్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు, పరిశుభ్రత, తాగునీరు, వీధిదీపాలు, డ్రైనేజీ, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, ప్రతి సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించే దిశగా పాలకవర్గం పనిచేయాలని అన్నారు. రాబోయే ఐదేళ్లలో కాచికల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నూతన పాలకవర్గం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఖమ్మం కమిషనరేట్ ప్రజలకు**

# ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ వారి సూచనలు



ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 30 తరంగాలు : ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలు వారి కుటుంబ సభ్యులతో సంతోషం గా జరుపుకోవాలని ఖమ్మం ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ తెలియజేశారు . యువకులు బైక్ మీద ప్రమాదకర విన్యాసాలు, అతి శబ్దాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకి గురి చేయవద్దన్నారు. చేస్తే అటువంటి వాహనాలు స్వాధీనం చేసుకోబడతాయన్నారు. నూతన సంవత్సర వేడుకలు కారణం గా ఖమ్మం నగరం నలు మూలల డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది. కావున మద్యం సేవించి వాహనాలు నడపరాదు. మద్యం సేవించి పోలీసులకి దొరికిన యెడల మీరు జైలుకి వెళ్లాల్సి వస్తుంది. మీ సంతోష సమయం పోలీస్ స్టేషన్ లో గడపకండి. స్త్రీలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించండి,మీ ఆనందం కోసం ఇతరులకు ఇబ్బంది కల్గించ వద్దు. మీరు షాపింగ్ కి లేదా ఏదైనా ఈవెంట్ కి వెళ్ళినప్పుడు పోలీస్ వారి సూచనలు పాటిస్తూ, ట్రాఫిక్ కి ఇబ్బంది కలగకుండా చూసుకోగలరని ఖమ్మం ట్రాఫిక్ సిఐబెల్లం సత్యనారాయణ అన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంఎల్ఏ రాజయ్య

జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 30,(తరంగాలు) మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో బాలక్రిష్ణ,అనిల్ మరణించగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వారి పార్థివ దేహాలను సందర్శించి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, గోలి కవిత రెడ్డి,అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి పరిరక్షణలో ఎలాంటి రాజీ లేదు

- జూబ్లీహిల్స్ నియోజకవర్గ హామీలపై సమీక్ష
- మైనార్టీల శ్మశాన వాటికల సమస్యకు త్వరిత పరిష్కారం
- ఆక్రమణలపై కఠిన చర్యలకు ఆదేశం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి




హైదరాబాద్, డిసెంబర్ 30 తరంగాలు:

ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తులని, వాటి పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని రెవెన్యూ, హౌసింగ్ %ు% ఐఅండ్‌పీఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు, ఇతర కీలక అంశాలపై సచివాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో సహచర మంత్రి మహ్మద్ అజారుద్దీన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కూడా పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని బోరబండ, ఎర్రగడ్డ, షేక్‌పేట్ ప్రాంతాల్లో దశాబ్దాలుగా మైనార్టీలు శ్మశాన వాటికలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. ఈ సమస్యను వీలైనంత త్వరితగతిన రక్షణ శాఖ, రెవెన్యూ శాఖ, వక్ఫ్ బోర్డు సమన్వయంతో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అవసరమైన చోట రెవెన్యూ భూమిని రక్షణ శాఖకు బదలాయించి, వారి నుంచి ప్రత్యామ్నాయ భూమిని తీసుకోవాలని, అలాగే అనుకూలమైన భూమిని వక్ఫ్ బోర్డుకు అప్పగించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో కఠినంగా వ్యవహరించాలని మంత్రి స్పష్టం చేశారు. పేదల సంక్షేమం, ప్రజా అవసరాలు, అభివృద్ధి కార్యక్రమాల కోసం వినియోగించాల్సిన ప్రభుత్వ భూములను కొద్దిమంది స్వార్థ ప్రయోజనాల కోసం ఆక్రమించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తేల్చి చెప్పారు. ఆక్రమణలను గుర్తించిన వెంటనే నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే భూములను ఖాళీ చేయించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. వివాదాల్లో ఉన్న భూముల పరిరక్షణకు న్యాయపరంగా ఎదుర్కొని కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో టీఎంఆర్ఈఐఎస్ వైస్ చైర్మన్ ఫహీం ఖురేషి, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి బి. షఫీల్లాహ్, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైయినేజీ పనులకు శంకుస్థాపన



-గాజువాక : జివిఎంసి 71వ వార్డు పరిధి సుందరయ్య కాలనీ, దత్తసాయినగర్‌లో సుమారు రూ.3.30 కోట్లతో చేపట్ట నున్న డ్రెయినేజీ పనులకు కార్పొరేటర్ రాజాన రామారావుతో కలిసి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల అవసరాలకనుగుణంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గాజువాక నియోజకవర్గ పరిధిలో రూ.223 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టామని చెప్పా రు. కార్యక్ర మంలో టిడిపి గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివా సరావు, నాయకులు వెన్నెల ఈశ్వరరావు, పప్పు రాజారావు, కరణం కనకారావు, పప్పు శంకరరావు, రొంగలి లక్ష్మీనాయుడు, వార్డు అధ్యక్షుడు బొడ్డేడ నాయుడు, కార్యదర్శి చంద్రరావు, నక్కా రాజారావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి శ్రీనివాసరావు, రమణ, శంకరమ్మ, కుంచుమాంబ కాలనీ అధ్యక్షుడు మోహన్, జోనల్ కమిషనర్ శేషాద్రి, డిఇ అప్పారావు, ఎఇ, వర్క్ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

### గిరిజన సంప్రదాయాలను
## యువతకు అనుసంధానించాలి

: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము




గుమ్లా, డిసెంబర్,30 తరంగాలు::జారండ్ రాష్ట్రంలోని గుమ్లాలో నిర్వహించిన అంతర్రాజ్యీయ జనసాంస్కృతిక సమాగమం %-% కార్తీక్ జాత్ర కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె గిరిజన సమాజ సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణపై కీలక వ్యాఖ్యలు చేశారు. గిరిజన సమాజాల సంప్రదాయాలను యువతకు, భవిష్యత్ తరాలకు అనుసంధానించడం అత్యంత అవసరమని ఆమె స్పష్టం చేశారు. అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతున్న వేళ, గిరిజన వారసత్వం, గుర్తింపును కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని రాష్ట్రపతి సూచించారు. ఆధునిక విద్య, సాంకేతికతను స్వీకరిస్తూనే తమ మూలాలను మరిచిపోకూడదని యువతకు ఆమె హితవు పలికారు. సంప్రదాయం, అభివృద్ధి రెండూ పరస్పరం విరుద్ధాలు కావని, రెండింటిని సమన్వయం చేసుకుంటేనే సమగ్ర పురోగతి సాధ్యమవుతుందని అన్నారు. కార్తీక్ జాత్ర వంటి సాంస్కృతిక ఉత్సవాలు గిరిజన సమాజ జీవన విధానం, కళలు, ఆచారాలను దేశానికి పరిచయం చేసే వేదికలుగా నిలుస్తున్నాయని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా గిరిజన సంస్కృతి పట్ల గౌరవం పెరుగుతుందని, యువతలో ఆత్మవిశ్వాసం బలపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. దేశ అభివృద్ధిలో గిరిజన సమాజానికి ప్రత్యేక స్థానం ఉందని, వారి సంప్రదాయ జ్ఞానం, ప్రకృతి పట్ల ఉన్న గౌరవ భావన నేటి సమాజానికి మార్గదర్శకమని రాష్ట్రపతి అన్నారు. గిరిజన వారసత్వాన్ని కాపాడుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేయడమే నిజమైన ప్రగతిగా ఆమె పేర్కొన్నారు.

## ఐఏఎస్‌ల బదిలీలు

హైదరాబాద్ , : రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసిం ది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ ప్రధా న కార్యదర్శి కె రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. నల్లగొడ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఇలా త్రిపాఠిని నిజామాబాద్ కలెక్టర్‌గా బదిలీ చేశారు. సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్‌గా ఉన్న చంద్రశేఖర్‌ను నల్లగొండ కలెక్టర్‌గా నియమించారు. జీహెఎంసీకి కొత్త సారథులజీహెచ్ఎంసీ నగరంలోని క్యూర్ ప్రాం తాన్ని కాలుష్య రహితంగా, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని సీఎం నిర్ణ యించిన నేపథ్యంలో అనుభవజ్ఞులైన అధికారులకు జోనల్ బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్‌గా ఆమెకు కీలకమైన కూకట్‌పల్లి, శేరిలింగంప ల్లి, కుత్బుల్లాపూర్ జోన్ల బాధ్యతలు అప్పగించారునిజామాబాద్ కలెక్టర్‌గా ఉన్న టి వినయ్ కృష్ణారెడ్డిని జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్‌గా బదిలీ చేస్తూ.. మల్కాజిగిరి, ఎల్బీనగర్, ఉప్పల్ జోన్ల పర్యవేక్షణ బాధ్యతలు కట్టబెట్టారు. అలాగే మహిళా శిశు సం క్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజాకు.. సృజన స్థా నంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి వికారాబాద్ జిల్లా తాండూరు సబ్ కలెక్టర్‌గా ఉన్న ఉమా శంకర్ ప్రసాద్‌ను నారాయణపేట అడిషనల్ కలెక్టర్‌గా నియమించారు. గతంలో ఇక్కడ నారాయణ్ అమిత్ మాలెంపాటిని నియమిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను ప్రభుత్వం రద్దు చేసింది.

### బాలాజీ ఆలయానికి భక్తుల రద్దీ
## పలు మార్గాల్లో వాహనాల కదలిక మందగింపు

- రోడ్ నంబర్ 12 (విరించి జంక్షన్) వైపు భారీ ట్రాఫిక్
- పీక్ అవర్స్‌లో ఆలస్యాలు తప్పవని సూచన
- ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించాలన్న సూచన







హైదరాబాద్‌డిసెంబర్,30 తరంగాలు:

రోడ్ నంబర్ 12 (విరించి జంక్షన్) వద్ద ఉన్న బాలాజీ ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తుండటంతో పాటు పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ పెరగడంతో, పలు ప్రధాన మార్గాల్లో వాహనాల కదలిక మందగించిందని తెలంగాణ పోలీస్ తెలిపింది. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో రద్దీ ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులు ఆలస్యాన్ని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అసెంబ్లీ, రవీంద్రభారతి, చీఫ్ ఆఫీస్, లక్డీకాపూల్, సైఫాబాద్ పోలీస్ స్టేషన్, మాసబ్‌ట్యాంక్ ఎక్స్ రోడ్, ఖాజా మాన్షన్ ప్రాంతాల నుంచి రోడ్ నంబర్ 12 (విరించి జంక్షన్) వైపు వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ నెమ్మదిగా కదులుతోందని పోలీసులు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తుల వాహనాల సంఖ్య పెరగడంతో ఈ మార్గాల్లో రద్దీ మరింత పెరిగినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులు ముందుగానే తమ ప్రయాణ ప్రణాళిక రూపొందించుకోవాలని, సాధ్యమైన చోట ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ముఖ్యంగా పీక్ అవర్స్‌లో ప్రయాణించే వారు ఆలస్యాలను అంచనా వేసుకుని బయలుదేరాలని తెలిపారు. ఈ ట్రాఫిక్ అంతరాయం వల్ల కలిగిన అసౌకర్యానికి పోలీసులు విచారం వ్యక్తం చేస్తూ, ప్రజల సహకారాన్ని కోరారు. ట్రాఫిక్ నియంత్రణ చర్యలు కొనసాగుతున్నాయని, పరిస్థితి సద్దుమణిగిన వెంటనే వాహనాల కదలిక సాధారణ స్థితికి వస్తుందని తెలిపారు.



## ఘనంగా ముక్కోటి ఏకాదశి పర్వదినం

### పెద్దఎత్తున తరలి వచ్చిన భక్తులు
### తీర్థప్రసాదాలు అందించిన అర్చకులు



నందిగాం, మండలంలోని పెంటూరులో వేంచేయున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయసన్నిధిలో మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం వైభవంగా జరిగింది. అర్చకు పండితుల వేదమంత్రాలతో భక్తులు శ్రీనివాసునికి పూజలు నిర్వహించారు. ఏకాదశి కావడంతో వైకుంఠ ఏకాదశి కావడంతో చుట్టుపక్కల గ్రామాలవారు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకోవడానికి పెద్దఎత్తున తరలివచ్చారు. ఆలయ ధర్మకర్తలు బొడ్డ జనార్దన్ రావు, కృష్ణారావులు అక్కడికి వచ్చిన భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు పటిష్ఠ ఏర్పాట్లు చేసారు. అలాగే స్వామివారిని టెక్కలి వైసిపి ఇన్చార్జి పేరాడ తిలక్, జెడ్పీటీసీ భార్గవి ఎంపీపీ, శ్రీరామ్మూర్తి, ఎంపీటీసీ విమలావతి, సర్పంచ్ రమణమ్మ జడ్యాడా, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## మహిళను నమ్మించి మోసం చేసిన కేసులో వ్యక్తి అరెస్టు



పాతపట్నం, మహిళను నమ్మించి మోసం చేసిన కేసులో వ్యక్తిని పాతపట్నం పోలీసులు అరెస్ట్ చేసారు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం మండలంలోని శోభ పంచాయతీ, కొర్రంగూడకి చెందిన బాధితురాలికి , ఒడిస్సా రాష్ట్రం, గజపతి జిల్లా, రాణి పేట పోస్ట్, పెద్దకింగ గ్రామానికి చెందిన నీలాపు శామ్సన్(తండ్రి సౌల) 24 సంవత్సరాలు వయసు గల అబ్బాయి మూడునెలలు క్రితం పరిచయమయ్యాడు. పరిచయంలో మహిలను మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వాడుకోవడమే కాకుండా ఆమెవద్ద నుంచి సుమారు రూ. 1,70,000/- తీసుకున్నాడు. అనంతరం పెళ్లిచేసుకోనని చెప్పడంతో మోసపోయానని గ్రహించిన యువతి పాతపట్నం పోలీసులను నిందితుడు నీలాపు శామ్సన్ ను అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయటకు తెలియడంతో సీఐ సన్యాశినాయుడు అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్ కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ తెలిపారు.

### తెంబూరులో గ్రామ రెవెన్యూ
## రీ సర్వేపై అవగాహన సదస్సు

రైతులు భూహక్కులు పొందాలని డీటీ సునీల్ విజ్ఞప్తి




పాతపట్నం, : కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి రీ సర్వే గ్రామసభ తెంబూరు మేజర్ పంచాయతీ రెవెన్యూ పరిధిలో మంగళవారం జరిగింది. గ్రామ సదస్సులో భూరీసర్వేపై రైతులకు, ప్రజలకు రెవెన్యూ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి పాతపట్నం మండల డిప్యూటీ తాహసిల్దార్ సునీల్ హాజం య్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూయజ మానులు తమ రికార్డులు సంతృప్తికరంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ భూ సర్వే కార్యక్రమాన్ని ప్రతి ఒక్క రైతు సహకరించాలన్నారు. ఎవరి భూములను వారు దగ్గరుండి సర్వే చేయించుకొని హక్కులు, ఎల్పీ నెంబర్లు పొందాలన్నారు. మీ గ్రామాలకు రెవెన్యూఅధికారులు వచ్చినప్పుడు రైతులు ఖచ్చితంగా పట్టాదారు పాస్ పుస్తకాలు , ఆధార్ కార్డులు తీసుకురావాలన్నారు. సర్వే వివరాలు రైతులకు ముందుగానే తెలియ చేస్తామని డిప్యూటీ తహశీల్దార్ వెల్లడించారు. భూమి యజమానులు రీ సర్వే జరుగుతున్నప్పుడు వచ్చి అధికారులకు హద్దులు చూపించాలని వారి హద్దులు మూలంగానే వారి భూమి చేస్తే వాటిని సక్రమంగా మళ్ళీ రికార్డులోకి లెక్కించడానికి వీలుంటుందని పేర్కొన్నారు. రైతులు దీనిని గమనించాలని మీ గ్రామాలలో అధికారులు వచ్చేటప్పుడు వారికి సహకరించాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీసర్వే సద్వినియోగం చేసుకొని భూహక్కులను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తెంబూరు గ్రామ సర్పంచ్ బెనియో వెంకటరమణ, పెద్ద సర్వేపల్లి సర్పంచ్ రోణంకి అన్నారావు, రెవెన్యూ డిప్యూటీ తహసిల్దార్ సునీల్, మండల సర్వేయర్ మోహన్, వీఆర్వో కే ఈశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ పి సిమ్మన్న, గ్రామ సర్వేయర్ రుకేంద్రరావు, సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## విశాఖలో 'బీచ్ వాక్' రెడ్ డ్రెస్ కవత్




విశాఖ సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్ర దం చేయాలని కోరుతూ . మంగళవారం విశాఖ ఆర్కే బీచ్ కాళీమాత టెంపుల్ నుండి ఏయూ కన్వెన్షన్ సెంటర్ వరకు 'బీచ్ వాక్' రెడ్ డ్రెస్ కవత్ నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర నాయకులు ఏవి నాగేశ్వరరావు, రమాదేవి, వి.శ్రీనివాసరావు, ఆర్కే ఎస్ వి కుమార్ జగ్గు నాయుడు, కే,లోకనాథం, తరతరులు పాల్గొన్నారు.

## శ్మశానానికి స్థల పరిశీలన



కొమ్మాది డెక్కన్ న్యూస్: జివిఎంసి 6వ వార్డు పరిధిలోని కె1, కె2, కె3, జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం కాలనీలకు సంబంధించి శ్మశానవాటిక స్థలం కోసం రెవెన్యూ అధికారులు సోమవారం పరిశీలించారు. కాలనీలకు శ్మశాన వాటిక లేక స్థానికులు పడుతున్న ఇబ్బం దులను వార్డు టిడిపి ప్రధాన కార్యదర్శి లొడగల జానకిరామ్ యువ నాయకులు గంటా రవితేజ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి ఆదేశాలివ్వడంతో సోమవారం రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పర్యటించారు. పలు అనువైన స్థలాలను పరిశీలించారు. రెవెన్యూ రికార్డులను సరిచూసి, నివేదిక అందజేస్తామని అధికారులు తెలిపారు.

# సంక్రాంతి రద్దీపై ముందస్తు చర్యలు: నేషనల్ హైవేలపై ప్రత్యేక సమీక్ష

- హైదరాబాద్%-%విజయవాడ హైవేపై రద్దీ నివారణకు ఆదేశాలు
- రద్దీ రోజుల్లో లేన్ క్లోజర్లు నిలిపివేత
- సురక్షిత ప్రయాణమే ప్రభుత్వ లక్ష్యం



హైదరాబాద్, డిసెంబర్,30 తరంగాలు:సంక్రాంతి పండుగ సందర్భంగా నేషనల్ హైవేలపై ఏర్పడే ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా హైదరాబాద్%-%విజయవాడ జాతీయ రహదారిపై జనవరి ఎనిమిదో తేదీ నుంచి వాహన రద్దీ అధికంగా ఉండనున్న నేపథ్యంలో, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రద్దీ రోజుల్లో రహదారులపై లేన్‌లను మూసివేసే పనులను పూర్తిగా నిలిపివేయాలని మంత్రి స్పష్టం చేశారు. అన్ని లేన్‌లను వాహనాల రాకపోకలకు అందుబాటులో ఉంచాలని, అవసరమైన చోట్ల తాత్కాలిక మరమ్మత్తులు వాయిదా వేయాలని సూచించారు. టోల్ ప్లాజాలు, జంక్షన్లు, ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలని ఆదేశించారు.ప్రయాణికులకు స్పష్టమైన దిశానిర్దేశం అందించేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో స్పష్టంగా కనిపించే హై విజిబిలిటీ బారికేడ్లు వినియోగించాలని మంత్రి సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా కంట్రోల్ రూమ్‌లు, సహాయక బృందాలు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు తెలిపారు.సంక్రాంతి పండుగకు లక్షలాది మంది సొంతూళ్లకు ప్రయాణిస్తారని, వారి భద్రత, సౌకర్యమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు సురక్షితంగా, సజావుగా తమ పండుగ ప్రయాణాలను పూర్తిచేసేలా ప్రభుత్వం పూర్తి బాధ్యతతో పనిచేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారి దర్శనం



తిరుమల,: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా తిరుమలలోని తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంను దర్శించుకున్నారు. పవిత్రమైన ఈ ప్రత్యేక రోజున శ్రీవారి వైకుంఠ ద్వారం గుండా ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీవారి దర్శనం అనంతరం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ఆచారాలను పాటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల సంక్షేమం, శాంతి, సమృద్ధి కోసం శ్రీవారిని ప్రార్థించినట్లు సమాచారం. వైకుంఠ ఏకాదశి రోజున తిరుమలలో భక్తుల సందడి నెలకొనగా, భద్రతా ఏర్పాట్ల మధ్య సీఎం దర్శనం ప్రశాంతంగా ముగిసింది.వైకుంఠ ఏకాదశి హిందూ సంప్రదాయాల్లో అత్యంత పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఈ రోజున శ్రీవారి దర్శనం చేసుకుంటే మోక్షప్రాప్తి కలుగుతుందనే విశ్వాసంతో దేశం నలుమూలల నుంచి భక్తులు తిరుమలకు తరలివచ్చారు. ముఖ్యమంత్రి దర్శనంతో ఈ పర్వదినానికి మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రసాద వితరణ



తగరపువలస, : స్థానిక తగరపువలస మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీరామ మందిరం వద్ద వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేకువ జాము నుండే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టీచర్ల హాజరు నమోదుకు
# తొలగనున్న ఇబ్బందులు




ఆనందపురం, : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలల్లో తమ ముఖ హాజరు నమోదుకు ఇప్పటివరకు పడుతున్న కష్టాలు ఇక తొలగను న్నాయి. ఇంటర్నెట్ లేనప్పుడు కూడా హాజరు నమోదు చేసేందుకు వీలుగా ప్రభుత్వం హాజరు మాడ్యూల్ను నవీకరించింది. శనివారం నుంచే ఈ విధానం అమలులోకి వచ్చింది. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లు రోజూ ఉదయం పాఠశాలలకు వెళ్లగానే, సాయంత్రం పాఠశాల వదిలి ఇళ్లకు వెళ్ళేటప్పుడు ముఖ హాజరు నమోదు చేయడం తప్పనిసరి. అయితే ముఖ హాజరు మొబైల్లో ఇంటర్నెట్ అందుబాటులో ఉన్నప్పుడే నమోదవుతుంది. నమోదు కాక వారు పాఠశాలలకు హాజరుకానట్లు చూపిస్తోంది. దీంతో ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తంచేస్తూ ప్రభుత్వానికి తమ గోడును వెళ్లబోసుకున్నారు.దీంతో విద్యాశాఖ ఉన్నతాధికారుల అదేశాల మేరకు టీచర్లహాజరు మాడ్యూల్ను నవీకరించింది. దీంతో సిస్టమ్ స్వయం చాలకంగా టైం స్టాంప్ను క్యాప్చర్ చేస్తుంది. ఇంటర్నెట్ అందుబాటులోకి రాగానే ప్రతి 15 నిమిషాలకు హాజరు అప్డేట్ చేస్తుంది.నవీకరించిన ప్రకారం ఇంటర్నెట్ ఉన్నా లేకున్నా టీచర్ ఏ సమయంలో హాజరు నమోదుకు ప్రయత్నించాడో అదే సమయానికి సిస్టం లో హాజరు నమోదవుతుంది.

## డ్రగ్స్ వాడకం పై వ్యాసరచన పోటీలు



కురుపాం, : అభ్యుదయం సైకిల్ యాత్ర పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం సైకిల్ యాత్రలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, పాలకొండ సబ్ డివిజన్ డిఎస్పి ఎం రాంబాబు ఆధ్వర్యంలో ఎల్విన్ పేట సిఐ బి. హరి, పాలకొండ సబ్ డివిజన్ కి సంబంధించిన అన్ని పోలీస్ స్టేషన్లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాలు సాధించిన విజేతలకు కురుపాం పోలీస్ స్టేషన్లో సమాజం పై గంజాయి ఇతర మాదకద్రవ్యాల ప్రభావం, వాటి దుష్పరిణామాలు, మాదకద్రవ్యాల నివారణలో విద్యార్థుల యొక్క పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించినారు.

# మూడురోజులు క్యూలో ఉంటే ఒక బస్తా ఇస్తారట

### యూరియా కోసం రైతులు పడికాపులు, క్యూలైన్లో కుమ్ములాటలు



లావేరు, : అందరికీ యూరియా అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు సరిపడినంత యూరియా ఇవ్వకపోగా అడిగితే బెదిరింపులకు దిగుతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లావేరు మండలం పెద్దరావుపల్లి పంచాయతీలో గల గ్రామ సచివాలయం వద్ద యూరియా ఇస్తున్నారని తెలిసి రైతులు పెద్దఎత్తున చేరుకున్నారు. రైతులంతా ఒకేసారి రావడంతో మనిషికి ఒకబస్తా ఇస్తానని ఇన్ఛార్జ్ ఏఓ చెప్పడంతో రైతులంతా ఆందోళన, ఆవేదన చెందారు. దీంతో అధికారిని అడిగే ప్రయత్నం చేయగా తాను ఈగ్రమానికి ఇన్ ఛార్జ్ ను మాత్రమే మీకు యూరియి ఇవ్వనని బెదిరిస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. పెద్దరావుపల్లి. బయ్యన్నపేట యాతపేట .అరంగిపేట, నక్కపేట .గ్రామాల్లో ఎటువంటి సమాచారం లేకుండా మంగళవారం యూరియా పంపిణీ చేయాడానికి ప్రభుత్వ అధికారులు నిర్ణయించడాన్ని రైతులు తప్పుబట్టారు. గత మూడు దఫాలుగా ఇలానే అగ్రికల్చరల్ అసిస్టెంట్ చేస్తున్నాడని రైతులు గగ్గోలు పెడుతున్నారు. పంచాయితీ కార్యదర్శికి చెప్పినా పట్టించుకోవడంలేదు సరికదా తాను ఆడమనిషినని చూడకుండా దుర్భాషలాడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేసారు. మూడురోజులు గా ఒక బస్తా యూరియికోసం తిరుగుతున్నానని రోజు కూలీ 600 అని ఈ మూడు రోజుల్లో 1800 నష్టపోయానని కన్నీరు మున్నీరయ్యారు



# అంగన్వాడీ కార్యకర్తలు మెరుగైన సేవలు అందించాలి

- సాంకేతిక పరికరాలతో ప్రజలకు చేరువవ్వాలి ...ఎమ్మెల్యే ఎంజీఆర్



హిరమండలం, : కొత్తూరు ప్రాజెక్టు పరిధిలోని కొత్తూరు, హిరమండలం, ఎల్.ఎన్.పేట మండలాలకు చెందిన మినీ అంగన్వాడీ కార్యకర్తలుకు మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా పదోన్నతి నియామక పత్రాలను మంగళవారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియామక పత్రాలను అందజేయడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు చిన్నపిల్లల ఆరోగ్యం, గర్భిణీ స్త్రీల పోషణ విషయంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని.మీ సేవలు అభినందనీయమైనవన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు. అంగన్వాడీ కార్యకర్తలకు 5జి మొబైల్ ఫోన్లు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో అంగన్వాడీ కార్యకర్తల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే చెందుతుందని,భవిష్యత్తులో కూడా అంగన్వాడీ కార్యకర్తల సంక్షేమానికి ఉమా జానికి మాట్లాడుతూ ఈ మూడు మండలాల పరిధిలో 28 మినీ అంగన్వాడీలకు మెయిన్ అంగన్వాడీలుగా ప్రమోట్ చేయబడింది అన్నారు. బాల్య వివాహ లపైన ప్రమాణం చే ఇంచారు . కార్యకర్తల మధ్య ఆయన కేక్ కట్ చేసి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి తిరుపతిరావు, ల్లేశ్వరరావు, ఉప తాసిల్దార్ ప్రసాదరావు డిప్యూటీ ఎంపీడీవో శిరీష, సింహాచలం నాగేశ్వరరావు శ్రీధర్ గోవిందరావు, మండల అధికారులు, మండల ఎన్డీఏ కూటమి నాయకులు, అంగనవాడి సూపరవైజర్ లు టీచర్లు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## హెచ్ఏఎల్ 'ధ్రువ్' న్యూ జనరేషన్
# హెలికాప్టర్ తొలి విజయవంతమైన ప్రయాణం

- పౌర విమానయాన రంగంలోకి హెచ్ఏఎల్ అధికారిక అడుగు- బెంగళూరులో చారిత్రక తొలి ఫ్లైట్
- కేంద్ర పౌర విమానయాన మంత్రి జెండా ఊపి ప్రారంభం



బెంగళూరు, :భారత విమానయాన రంగంలో మరో కీలక మైలురాయి నమోదైంది. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ అభివృద్ధి చేసిన 'ధ్రువ్' న్యూ జనరేషన్ హెలికాప్టర్ తొలి ప్రయోగాత్మక విమానయానాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. దీంతో పౌర విమానయాన హెలికాప్టర్ రంగంలోకి హెచ్ఏఎల్ అధికారికంగా ప్రవేశించినట్టైంది. ఈ చారిత్రక ఘట్టం కర్ణాటక రాజధాని బెంగళూరులో చోటుచేసుకుంది.ఈ తొలి విమానయానాన్ని కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశీయంగా అభివృద్ధి చేసిన హెలికాప్టర్లు పౌర విమానయాన రంగంలోకి రావడం భారత్‌కు గర్వకారణమని అన్నారు. స్వదేశీ సాంకేతికతతో రూపొందిన ఈ హెలికాప్టర్ భవిష్యత్తులో దేశీయ అవసరాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ కీలక పాత్ర పోషించగలదని అభిప్రాయపడ్డారు.'ధ్రువ్' న్యూ జనరేషన్ హెలికాప్టర్ ఆధునిక సాంకేతిక లక్షణాలు, మెరుగైన భద్రతా ప్రమాణాలు, బహుముఖ వినియోగ సామర్థ్యంతో రూపొందించబడింది. వైద్య అత్యవసర సేవలు, విపత్తు నిర్వహణ, పర్యాటకం, కార్పొరేట్ రవాణా వంటి పౌర అవసరాలకు ఈ హెలికాప్టర్‌ను వినియోగించవచ్చని హెచ్ఏఎల్ అధికారులు తెలిపారు. తొలి ఫ్లైట్ విజయవంతం కావడంతో, రాబోయే రోజుల్లో మరిన్ని పరీక్షలు పూర్తి చేసి వాణిజ్య వినియోగానికి సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు.

దేశీయ విమానయాన రంగంలో స్వయం సమృద్ధి దిశగా ఇది మరో బలమైన అడుగుగా భావిస్తున్నారు. హెచ్ఏఎల్ పౌర విమానయాన విభాగంలోకి ప్రవేశించడం భారత ఏరోస్పేస్ రంగానికి కొత్త అవకాశాలను తెరుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు



## పుష్పగిరి వేణుగోపాల స్వామిని దర్శించుకున్న జెడ్పీ చైర్మన్ కుటుంబసభ్యులు



జామి, : ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని జామి మండలం, అన్నమరాజుపేట గ్రామంలో కొలువైన శ్రీ పుష్పగిరి వేణుగోపాల స్వామిని ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) తన కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన చిన్న శ్రీను కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ నిర్వాహకులు, వేద పండితులు 'పూర్ణకుంభం' తో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఆయన పట్టు వస్త్రాలు సమర్పించి, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ పవిత్ర కార్యక్రమంలో చిన్న శ్రీను తో పాటు ఆయన సతీమణి మజ్జి పుష్పాంజలి, అల్లుడు నెల్లిమర్ల నియోజకవర్గ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు ప్రదీప్ నాయుడు, కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొన్నారు. కుటుంబ సభ్యులందరూ కలిసి ఉత్తర ద్వార దర్శనం చేసుకుని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేద పండితులు మజ్జి శ్రీనివాసరావు కుటుంబానికి ఆశీర్వచనాలు అందించి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## జీతం 60 వేలు, ఖర్చు 50 వేలు
# ఏఎన్ఎం చీమల నాగమణి ఆవేదన

### సీఎం కు లేఖరాసిన నాడి శెట్టి శాంతారావు



విజయనగరం, : విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం కొండవెలగాడ పిహెచ్సి..కొండపేట సబ్ సెంటర్ లో పనిచేస్తున్న ఏఎన్ ఎం చీమల నాగమణి కు 2006 వ సంవత్సరం నుండి కిడ్నీలు పాడైపోయి, ఐదు వెన్నపూసలు తొలగించి, నరాలు, కీళ్ల ఆపరేషన్ చేయుట ద్వారా కుడికాలు కుంచిపోయి వికలాంగురాలుగా మారిన నప్పటినుండి నేటి వరకు మందులకు, ఇంజెక్షన్ లకు నెలకు సుమారు రూ.48,000/-లు పైగా ఖర్చు అవుతుందని తను ఏఎన్ఎం గా ప్రస్తుతం రీ-డిప్లాయిమెంట్ ప్రకారం మోపాడ పీహెచ్ సి చింతలవలస-2 వెల్నెస్ సెంటర్ నందు పనిచేస్తున్నానని, నేను ఏఎన్ఎం గా పనిచేస్తున్నందున జీతం రూ.60,000/-లు వస్తుందని నాజీతంలో నా అనారోగ్యానికి మందులకు మరియు ఇంజెక్షన్ లకూ నెలకు సుమారు రూ.50,000/-లు ఖర్చు అవుతుందని ఇంకనూ మిగిలింది కేవలం రూ.10,000/-లు మాత్రమే నని..ఈ డబ్బుతోనే అద్దె ఇల్లుకు ఇంటి అద్దె చెల్లించుకోలేక ఇబ్బందులు పడుతున్నానని, ఇంట్లో నలుగురు సభ్యులతో ఇల్లు గడవడం కష్టమౌతుందని, దీంతో పాటు కరెంట్, గ్యాస్, తదితర శ్రీ గోపినాధం సాంస్కృతిక సేవా సంస్థ కు చీమల నాగమణి ఏఎన్ఎం తన గోడును వెల్లడించారు. వచ్చిన నెల జీతం కంటే మందులకు, ఇంజెక్షన్ లకు పూర్తిగా ఉచితంగా పంపిణీ చేసేవిధంగా ప్రభుత్వ ఆదేశాలను జారీ చేయడం కానీ లేదా పై మందులకు ఇంజెక్షన్ లకు అయ్యే ఖర్చుకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మెయిల్ ద్వారా లేఖను పంపుతూ విన్నవించారు.

## సిఐటియు జోన్ కమిటీ ఆధ్వర్యంలో క్యాలెండర్ విడుదల

తగరపువలస : స్థానిక చిట్టివలస సిఐటియు జోన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజాశక్తి నూతన సంవత్సర (2026) క్యాలెండర్ విడుదల చేశారు. మాట్లాడుతూ కార్మికులకు రైతులకు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 4 వరకు జరిగే మహాసభలు జయప్రదం చేయాలని నూతన సంవత్సర ఆరంభంలో సిఐటియు మహా సభలు జరగడం బహిరంగ సభను జయప్రదం చేయాలని, ఆయన కార్మిక వర్గానికి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జోన్ కార్యదర్శి ఎస్ అప్పలనాయుడు, ప్రజా నాట్య మండలి పంపాన సూర్య నారా యణ, పింఛన్లు సంఘం సెక్రె టరీ బాబాజీ, డివైఎఫ్ఐ నాయకులు మట్ట రవి, గుజ్జు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## 2025.. విశ్వవిజేతలుగా మన మహిళామణులు

2025 సంవత్సరం భారత మహిళల క్రికెట్ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతుంది. 47 ఏళ్ల నిరీక్షణకు తెర దించుతూ హర్మన్ సేన విశ్వవిజేతగా నిలిచింది. వన్డే వరల్డ్‌కప్‌ను కైవసం చేసుకుంది. 1978 నుంచి భారత మహిళల జట్టు చేస్తున్న ప్రయత్నం చివరికి ఈ ఏడాది ఫలించింది. 2005లో మిథాలీ సారథ్యంలో ఫైనల్‌కు చేరినా ఓటమి తప్పలేదు. 2017లోనూ మిథాలీ సేనకు కప్పు చిక్కినట్లే చిక్కి చేజారింది. కానీ హర్మన్ సేన ఈసారి ఒడిసి పట్టుకుంది. దశాబ్దాల నాటి టీమ్ఇండియా కలను సాకారం చేసుకుంస్వదేశంలో జరిగిన ఈ మెగా టోర్నీలో తొలుత వరుస పరాజయాలతో తడబడినా.. పడిలేచిన కెరటంలా తిరిగి పుంజుకుంది. ముఖ్యంగా సెమీస్‌లో కంగారూలపై అద్భుత విజయం సొంతం చేసుకుంది. అనంతరం ఫైనల్‌లో సఫారీలపై పైచేయి సాధించి, కలల కప్పును కళ్లకద్దుకుంది!ఇది సమష్టి విజయఫైనల్‌లో టీమ్ఇండియా టాస్ ఓడింది. మొదట బ్యాటింగ్ చేయాల్సి వచ్చింది. మొదటి వికెట్‌కు రికార్డ్ స్థాయిలో శతక భాగస్వామ్యం నమోదైంది. 27 ఓవర్లకు స్కోరు 162/1. దీంతో టీమ్ఇండియా 350 పరుగులు చేస్తుందని అభిమానులు, క్రికెట్ విశ్లేషకులు భావించారు. కానీ అనూహ్యంగా టీమ్ఇండియా 298 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో అంతటా ఉత్కంఠ నెలకొంది. మూడోసారి కూడా కప్పు అందకుండా పోతుందా.. అని అభిమానుల్లో కాస్త అలజడి ఆలౌట్ చేశారు. ఫైనల్‌లో 52 పరుగులతో విజయం సాధించారు. ప్రతీక రావల్ గాయపడటంతో అనూహ్యంగా జట్టులోకి వచ్చిన షెఫాలీ వర్మఫైనల్‌లో అటు బ్యాట్‌తోనూ (87బీ 78 బంతుల్లో, 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఇటు బంతితోనూ (36/2) రాణించింది. దీప్తిశర్మ 5 వికెట్ల ప్రదర్శన చేసింది. బ్యాటింగ్‌లోనూ (58బీ 58 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) మెరిసింది. ఓపెనర్ స్మృతి మంధాన (45) చక్కటి ఆరంభాన్ని అందించింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌం సరైన సమయంలో షెఫాలీ చేతికి బంతిని అందించి వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. అలా ఆటగాళ్ల సమష్టి కృషితో టీమ్ఇండియా విజయం సాధించింది.

## అతడు టెస్టులు ఆడతానంటే.. బీసీసీఐ వద్దంటుందా?: రాబిన్ ఉతప్ప

హార్దిక్ పాండ్య టెస్ట్ క్రికెట్‌పై టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప కీలక వ్యాఖ్యలు చేశాడు. అతడికి టెస్ట్ జట్టులో పునరాగమనం చేసే సత్తా ఉందని అభిప్రాయపడ్డాడు. ఒకవేళ అదే జరిగితే ఆ ఆల్‌రౌండర్‌కు నం.7వ స్థానం సరిగ్గా సరిపోతుందన్నాడు. ప్రస్తుతం హార్దిక్ పాండ్యకు ఉన్న ఫిట్‌నెస్.. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌ను సరిగా నిర్వహిస్తే, టెస్ట్ క్రికెట్ ఆడేందుకు సరిపోతుందని ఉతప్ప తన యూట్యూబ్ ఛానల్ వేదికగా అభిప్రాయపడ్డాడు. “ఒకవేళ హార్దిక్ పాండ్య టెస్ట్ క్రికెట్‌లో పునరాగమనం చేస్తే.. నం.7వ స్థానం అద్భుతంగా సరిపోతుంది. ప్రస్తుతం అతడు ఆడుతున్న విధానాన్ని చూస్తే.. ఏదైనా జరగొచ్చు అనిపిస్తోంది. ఎందుకంటే ఇది క్రికెట్. హార్దిక్ పాండ్య టెస్ట్ క్రికెట్ ఆడాలని నిశ్చయించుకుంటే.. బీసీసీఐ అతడికి అడ్డు చెబుతుందా? ‘నేను ఆడతాను.. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్‌ను సాధిస్తాను’ అని అతడు అంటే బీసీసీఐ నో చెబుతుందనైతే నేను అనుకోను’ అని రాబిన్ ఉతప్ప విశ్లేషించాడు. అలాగే ప్రస్తుతం టీమ్ఇండియాలో టెస్ట్ క్రికెట్‌లో ఆల్‌రౌండర్ల మీద అంత ఒత్తిడి లేదని ఉతప్ప అన్నాడు. ‘ఆల్ రౌండర్లు 20



ఓవర్లు బౌలింగ్ చేస్తున్నారా? నితీశ్‌కుమార్ రెడ్డి అయితే అన్ని ఓవర్లు బౌలింగ్ చేయడం లేదు. అతడు దాదాపు 12 ఓవర్ల వరకు బౌలింగ్ చేస్తున్నాడు. ప్రస్తుతమున్న ఫిట్‌నెస్ ప్రకారం చూసుకుంటే హార్దిక్ పాండ్య ఒక ఇన్నింగ్స్‌లో 12 నుంచి 15 ఓవర్లపాటు బౌలింగ్ వేయగలడు.

## రికార్డ్‌కు అడుగు దూరంలో స్మృతి మంధాన



: భారత మహిళల క్రికెట్ జట్టు స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన ఓ రికార్డ్‌కు అడుగు దూరంలో ఉంది. ఆమె మరో 62 పరుగులు చేస్తే 2025లో అంతర్జాతీయ క్రికెట్‌లో ఎక్కువ పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచే అవకాశముంది. అలాగే ఆమె ఈ విషయంలో టీమ్ఇండియా బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌ను (%ూష్ట్రబఎఝఅ +అశ్రీశ్రీ%) సైతం అధిగమించే ఛాన్స్ ఉంది. ప్రస్తుత సంవత్సరంలో ఆమె ఇప్పటివరకు అన్ని ఫార్మాట్లలో కలిపి 1,703 పరుగులు చేసింది. గిల్ 1,764 రన్స్ చేశాడు. మహిళల క్రికెట్‌లో ఇప్పటికే మంధాన అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచింది. నిజానికి ఆమె ప్రస్తుతం శ్రీలంకతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ప్రారంభ మ్యాచుల్లో పెద్దగా రాణించలేదు. ఒకవేళ వాటిల్లో మరిన్ని పరుగులు చేసి ఉంటే.. ఇప్పటికే శుభ్‌మన్ గిల్‌ను వెనక్కి నెట్టి ఉండేది. అయితే తిరువనంతపురం వేదికగా ఆదివారం శ్రీలంకతో జరిగిన నాలుగో టీ20లో మాత్రం ఆమె 48 బంతుల్లోనే 80 పరుగులు పూర్తి చేసుకుంది. ఇందులో 11 ఫోర్లు, 3 సిక్స్‌లు ఉన్నాయి. మరికొన్ని గంటల్లోనే అయిదో టీ20 ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో స్మృతిమంధాన ఈ మ్యాచ్‌లోనూ ఒక భారీ ఇన్నింగ్స్ ఆడితే.. రికార్డ్ సృష్టించే అవకాశముంది. స్మృతి మంధాన ఇప్పటివరకు తన కెరీర్‌లో 7 టెస్ట్ మ్యాచుల్లో 57.18 యావరేజ్‌తో 629 పరుగులు చేసింది. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి.



## అతడే.. బౌలర్ ఆఫ్ ది ఇయర్: రవిచంద్రన్ అశ్విన్

టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ తన దృష్టిలో బౌలర్ ఆఫ్ ది ఇయర్ ఎవరో చెప్పేశాడు. ఈ విషయంలో వరుణ్ చక్రవర్తికే (%ఝఅతడు ఓటు వేశాడు. తన యూట్యూబ్ ఛానల్ వేదికగా అశ్విన్ ఈ మేరకు విశ్లేషించాడు. ‘నా దృష్టిలో వరుణ్ చక్రవర్తి టీమ్ఇండియాకు బౌలర్ ఆఫ్ ది ఇయర్. అతడు జట్టుకు ఒక ఎక్స్ ఫ్యాక్టర్. టీమ్ఇండియా టీ20 వరల్డ్‌కప్ 2026 సాధించడంలో వరుణ్ కీలకపాత్ర పోషించబోతున్నాడు. ముఖ్యంగా అతడు టీ20 స్పెషలిస్ట్ బౌలర్’ అని అశ్విన్ అన్నాడు.వరుణ్ చక్రవర్తి ఒకానొక దశలో జట్టుకు దూరమై.. తిరిగి బలంగా తిరిగొచ్చిన అంశాన్నీ అశ్విన్ ప్రస్తావించాడు. ‘అతడు జట్టులో చోటు కోల్పోయినప్పుడు పుంజుకొని కమ్ బ్యాక్ ఇచ్చాడు. ప్రస్తుతం అతడు టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్‌లో ఉన్నాడు. నిజానికి అతడో ఆర్కిటెక్ట్. క్రికెట్ అతడి మొదటి ప్రొఫెషన్ కాదు. అతడు మొదట చెన్నైలో అయిదో డివిజన్‌లో బౌలింగ్ చేశాడు. తర్వాత నెట్ బౌలర్‌గా వచ్చాడు. తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో అద్భుతంగా బంతులు సంధించాడు’ అని అతడి క్రికెట్ ప్రయాణాన్ని అశ్విన్ గుర్తు చేశాడుఅలాగే టీ20 స్పెషలిస్ట్ బ్యాటర్ అభిషేక్ శర్మను కూడా అశ్విన్ కొనియాడాడు. ‘2025లో అభిషేక్ శర్మ బ్యాట్‌తో అద్భుతంగా రాణించాడు. ముఖ్యంగా పవర్‌ప్లేలో చక్కగా పరుగులు రాబట్టాడు. అతన్ని వన్డే ఫార్మాట్లో కూడా చూడాలని ఉంది. రెడ్‌బాల్ క్రికెట్‌లోనూ అతన్ని పరీక్షించొచ్చు. అతడు ఈ సంవత్సరానికి సంబంధించి అత్యుత్తమ బ్యాటర్’ అని అశ్విన్ కితాబిచ్చాడు.వారు రానున్న వన్డే వరల్డ్‌కప్ గెలవాలన్న ఆశయంతో ఉన్నారు. దాన్ని సాధించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. వారి ఆటను మనమంతా ఆస్వాదిస్తున్నాం’ అని పేర్కొన్నాడు. వరుణ్ చక్రవర్తి ఇప్పటివరకు ఆడిన నాలుగు వన్డేల్లో 10, 20 టీ20ల్లో 36 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.

## అగ్రస్థానంలో అర్జున్ బల్లను బలంగా కొడుతున్న కార్ల్‌సన్

దోహా: ప్రపంచ ర్యాపిడ్ చెస్‌లో కాంస్యం గెలిచిన భారత గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఇరిగేశి.. బ్లిట్జ్‌లోనూ సత్తా చాటుతున్నాడు. 13 రౌండ్లు ముగిసే సరికి 10 పాయింట్లు సాధించిన అతడు.. వాచీర్ లాగ్రేవ్ (10, ఫ్రాన్స్), కరువానా (10, అమెరికా)తో కలిసి అగ్రస్థానంలో ఉన్నాడు. 8 గేముల్లో గెలిచిన అర్జున్.. నాలుగింటిని డ్రాగా ముగించాడు. ఒక గేమ్‌లో ఓడిపోయాడు. అర్జున్ తొమ్మిదో రౌండ్లో ప్రపంచ నంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే)ను ఓడించడం విశేషం. ఓటమి అనంతరం కార్ల్‌సన్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. టేబుల్‌ను గుద్దాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. కరువానా చేతిలోనూ ఓడిన కార్ల్‌సన్.. ప్రస్తుతం 9 పాయింట్లతో ఉన్నాడు. నారాయణన్ (9) ఉమ్మడిగా మూడో స్థానంలో 9 పాయింట్లు సాధించాడు. గుకేశ్ 8.5 పాయింట్లతో ఉన్నాడు. టోర్నీలో మరో ఆరు రౌండ్లు మిగిలి ఉన్నాయి. అన్ని రౌండ్లు పూర్తయ్యేసరికి తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన ఆటగాళ్లు సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తారు. మహిళల విభాగంలో 10 రౌండ్లు ముగిసే సరికి ఫ్రాన్స్‌కు చెందిన రోబర్స్ ఎలీన్ 8.5 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది.



## భారత క్రికెట్.. ఈ ఏటి మేటి ఇన్నింగ్స్‌లు.. మీకు బాగా

టీమ్ఇండియాకు 2025లో మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ఏడాది ఆరంభంలో ఛాంపియన్స్ ట్రోఫీని సాధించిన పురుషుల జట్టు.. ఇంగ్లాండ్ గడ్డపై టెస్టు సిరీస్‌ను 2–2తో డ్రా చేసుకుంది. తర్వాత ఆసియా కప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. స్వదేశంలో నవంబర్‌లో సఫారీలతో జరిగిన టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్ కావడం అభిమానులు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. ఇక, మహిళల క్రికెట్ విషయానికొస్తే.. ఇంగ్లాండ్‌లో భారత జట్టు తొలిసారి టీ20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఎన్నో ఏళ్ల నుంచి కలలు కన్న మహిళల వన్డే ప్రపంచ కప్‌ను ఇదే ఏడాది భారత్ ముద్దాడింది. 2025లో కొంతమంది బ్యాటర్లు ముఖ్యమైన మ్యాచ్‌ల్లో కీలక ఇన్నింగ్స్‌లు ఆడి జట్టును విజయపథంలో నడిపించారుఫైనల్‌లో షెఫాలీ తుపానమహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లో షెఫాలీ వర్మ ఆడిన ఇన్నింగ్స్ మ్యాచ్‌కే హైలైట్‌గా చెప్పొచ్చు. అప్పటివరకు టోర్నీలో ఒకే మ్యాచ్ ఆడిన షెఫాలీ.. తుది పోరులో ఏ మాత్రం జంకు అనేదే లేకుండా ఆడింది. 7 ఫోర్లు, 2 సిక్స్‌ల సాయంతో 78 బంతుల్లో 87 పరుగులు చేసింది. మంధాన, జెమీమాతో కలిసి మంచి







భాగస్వామ్యాలు నెలకొల్పి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచింది.కష్టాల్లో ఆపద్బాంధవుడయ్యాడపాకిస్థాన్‌తో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో తిలక్ వర్మ అదరగొట్టాడు. 147 పరుగుల లక్ష్యఛేదనలో భారత్ 20 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో శాంసన్, శివమ్ దూబెల సహకారంతో ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టాడు. మొత్తం మీద ఆ మ్యాచ్‌లో తిలక్ వర్మ (69లిబీ 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరుపులు మెరిపించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్నాడు.కొండంత లక్ష్యం.. అయినా వెరవలేదమహిళల వన్డే ప్రపంచ కప్ సెమీ ఫైనల్‌లో భారత్ 339 పరుగుల కొండంత లక్ష్యాన్ని ఛేదించి రికార్డు సృష్టించింది. అందుక్కారణం జెమీమా రోడ్రిగ్స్ (127లిబీ 134 బంతుల్లో 14 ఫోర్లు) విలువైన ఇన్నింగ్స్. తీవ్ర ఒత్తిడిలోనూ జెమీమా (సమయోచితంగా ఆడి భారత్‌ను ఫైనల్‌కు చేర్చింది.పాక్‌పై ‘కింగ్’ సెంచఛాంపియన్స్ ట్రోఫీలో పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ (100లిబీ 111 బంతుల్లో 7 ఫోర్లు) శతక్కొట్టాడు. ఒత్తిడికి గురవకుండా చక్కగా స్ట్రైక్‌రొటేట్ చేస్తూ ‘కింగ్’ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు.

## మృణాల్ కామెంట్స్.. తెలుగు ఆడియన్స్ హ్యాపీ..!




టాలీవుడ్ లో ఛాన్స్ లు అందుకుని ఇక్కడ క్రేజ్ తో నేషనల్ వైడ్ గా పాపులారిటీ తెచ్చుకున్న భామలంతా కూడా తెలుగు సినిమాల వల్ల తమకు జరిగిన మేలు మర్చిపోతుంటారు. తనలో టాలెంట్ ఉంది కాబట్టే వాళ్లు ఛాన్స్ ఇచ్చారంటూ కొందరు కాస్త అతి చేసిన సందర్భాలు ఉన్నాయి. కానీ టాలీవుడ్ వల్ల తన కెరీర్ టర్న్ తీసుకుందని చెబుతూ తెలుగు పరిశ్రమ మీద తన ప్రేమను చూపించింది మృణాల్ ఠాకూర్. హిందీలో సీరియల్స్ చేసి ఆ తర్వాత సినిమాల్లో అవకాశాలు అందుకుంది మృణాల్ ఠాకూర్తెలుగులో సీతారామం సినిమాతో.ఐతే తెలుగులో సీతారామం సినిమాతో సూపర్ హిట్ అందుకున్న ఈ అమ్మడికి ఇక్కడ మంచి పాపులారిటీ వచ్చింది. బాలీవుడ్ లో తనతో లవ్ స్టోరీస్ తీయలేదు తనని కేవలం గ్లామర్ గానే చూపించారని అప్పట్లో ఒక ఇంటర్వ్యూలో చెప్పిన మృణాల్ ఠాకూర్ మరోసారి తెలుగు పరిశ్రమ మీద తన అభిమానాన్ని చెప్పింది. తెలుగు సినిమాల వల్లే తనకు గుర్తింపు వచ్చిందని వాటి వల్లే తన కెరీర్ మారిపోయిందని అంటుంది. బాలీవుడ్ మేకర్స్ ఏమైనా అనుకుంటారన్న డౌట్ లు ఏమి లేకుండా టాలీవుడ్ మీద మృణాల్ చూపిస్తున్న ఈ ప్రేమకు తెలుగు ఆడియన్స్ కూడా ఫిదా అవుతున్నారుఎంతోమంది ముంబై భామలు తెలుగులో స్టార్ క్రేజ్ వచ్చినా కూడా తెలుగు సినిమాలను, టాలీవుడ్ ని చిన్నచూపు చూసిన సందర్భాలు ఉన్నాయి. వాళ్ల కెరీర్ లో హిట్ సినిమాలు తెలుగులో ఉన్నా కూడా వాటిని వదిలేసి మిగతా భాషల్లో యావరేజ్ సినిమాల గురించి డిస్కషన్స్ పెట్టే వాళ్లు ఉన్నారు. కానీ వాళ్లందరికీ షాక్ ఇస్తూ మృణాల్ తెలుగు పరిశ్రమ మీద చేస్తున్న కామెంట్స్ తెలుగు ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తున్నాయిడెకాయిట్ మృణాల్ ఠాకూర్ ఖాతాలో సూపర్ హిట్ పడేలా.తెలుగులో సీతారామం, హాయ్ నాన్న తో హిట్ అందుకున్న మృణాల్ నెక్స్ట్ వచ్చిన ఫ్యామిలీ స్టార్ తో నిరాశపరచింది. ప్రస్తుతం అడివి శేష్ డెకాయిట్ తో మార్చిలో రాబోతుంది అమ్మడు. ఈమధ్యనే రిలీజైన డెకాయిట్ టీజర్ చూస్తే కచ్చితంగా మృణాల్ ఠాకూర్ ఖాతాలో సూపర్ హిట్ పడేలా ఉందిడెకాయిట్ తర్వాత కూడా రీసెంట్ గానే రెండు స్టోరీస్ దాదాపు ఓకే అయినట్టు తెలుస్తుంది. కథల ఎంపికలో మృణాల్ ఆచితూచి అడుగులు వేస్తుంది. ఐతే బాలీవుడ్ లో ఆమె ఇప్పటికీ ఒక మంచి లవ్ స్టోరీ కోసం ఎదురుచూస్తుండటం విశేషం. అక్కడ ఎందుకో మృణాల్ కి సరైన పాత్రలు రావట్లేదు. తెలుగులో ఆమె ప్రతిభ గుర్తించి స్టార్ ఛాన్స్ లు ఇస్తుండగా బాలీవుడ్ లో మాత్రం ఆమెను ఒక గ్లామర్ హీరోయిన్ గానే ప్రాజెక్ట్ చేస్తున్నారు. అందుకే మృణాల్ కూడా తెలుగు సినిమాల మీదే ఆసక్తి చూపిస్తుంది.

## ‘ధురంధర్’ వెయ్యి కోట్ల వెనుక.. దిమ్మతిరిగే నిజం!

భారతీయ చలనచిత్ర చరిత్రలో 1000 కోట్ల క్లబ్ అనేది ఒక బెంచ్ మార్క్. సాధారణంగా ఈ రికార్డ్ ని అందుకోవాలంటే సినిమా పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కావాలి. ముఖ్యంగా బాహుబలి, ఆర్ఆర్ఆర్, కేజీఎఫ్, కల్కి లాంటి సినిమాలు దక్షిణాది భాషల్లో రిలీజ్ అయ్యి, అక్కడి నుంచే భారీ వసూళ్లు రాబట్టాయి. కానీ రణ్‌వీర్ సింగ్ ‘ధురంధర్’ మాత్రం ఆ రూల్ ని బ్రేక్ చేసి సరికొత్త చరిత్ర సృష్టించింది. ఎలాంటి డబ్బింగ్ లేకుండా, సౌత్ భాషల్లో రిలీజ్ కాకుండానే ఈ మ్యాజికల్ ఫిగర్ ని టచ్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది.ఈ రికార్డు వెనుక ఉన్న అసలు విశేషం ఏంటంటే.. ఈ సినిమాను సౌత్ లో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో డబ్బింగ్ చేయలేదు. కేవలం హిందీ వెర్షన్ మాత్రమే దేశవ్యాప్తంగా రిలీజ్ చేశారు. అయినా సరే మన సౌత్ ఆడియెన్స్ భాషతో సంబంధం లేకుండా కంటెంట్ ని నమ్మి థియేటర్లకు వెళ్లారు. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం కేవలం సౌత్ ఇండియా నుంచే ఈ సినిమాకు దాదాపు 200 కోట్ల వరకు గ్రాస్ వచ్చిందట. ఒక స్ట్రెయిట్ హిందీ సినిమాకు సౌత్ లో ఈ రేంజ్ ఆదరణ దక్కడం చాలా అరుదుఇక లాభాల పరంగా చూస్తే ‘ధురంధర్’ ఇండియన్ సినిమాలోనే ‘మోస్ట్ ప్రాఫిటబుల్ ఫిల్మ్’ గా నిలిచే అవకాశం ఉందని అంటున్నారు. వేరే భాషల్లో డబ్బింగ్ ఖర్చులు, అక్కడ డిస్ట్రిబ్యూషన్ కమిషన్లు, భారీ ప్రమోషన్స్ హడావిడి లేకుండా సొంత రిలీజ్ ద్వారానే ఇంత మొత్తం రాబట్టడం విశేషం. దీనివల్ల నిర్మాతలకు మిగిలే లాభం మిగతా వెయ్యి కోట్ల సినిమాల కంటే చాలా ఎక్కువగా ఉంటుందని ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది.ఆదిత్య ధర్ టేకింగ్, స్పై యాక్షన్ థ్రిల్లర్ జానర్ కావడం సినిమాకు బాగా ప్లస్ అయ్యింది. కంటెంట్ బలంగా ఉంటే భాష అడ్డుకాదని ఈ సినిమా మరోసారి నిరూపించింది. సబ్ టైటిల్స్ సాయంతోనే మన ఆడియెన్స్ సినిమాను ఎంజాయ్ చేశారు అంటే కథలో ఎంత గ్రిప్పింగ్ ఎలిమెంట్స్ ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ‘ఏ’ సర్టిఫికెట్ సినిమా కావడం, ఎలాంటి కమర్షియల్ హంగులు లేకపోయినా ఈ రేంజ్ సక్సెస్ సాధించడం నిజంగా గ్రేట్మొదటి భాగం కేవలం హిందీ వెర్షన్ తోనే బాక్సాఫీస్ ని షేక్ చేసిందంటే, ఇక రాబోయే సీక్వెల్ పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. పార్ట్ 1 సక్సెస్ తో పార్ట్ 2 పై అంచనాలు మరో రేంజ్ కి వెళ్లాయి. ఒకవేళ రెండో భాగాన్ని కనుక అన్ని భాషల్లో డబ్బింగ్ చేసి రిలీజ్ చేస్తే, కలెక్షన్స్ ఏ రేంజ్ లో ఉంటాయో అంచనా వేయడం కష్టమే. పార్ట్-2 ని ఎవరు ఆపలేరు అనే టాక్ ఇప్పుడు ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తోంఇక ‘ధురంధర్’ విజయం ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ కు ఒక కొత్త కాన్ఫిడెన్స్ ఇచ్చింది. పాన్ ఇండియా రిలీజ్ అనే ట్యాగ్ లేకపోయినా, కంటెంట్ లో దమ్ముంటే బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టొచ్చని గట్టిగా చెప్పింది. 2025 బాక్సాఫీస్ విన్నర్ గా నిలిచిన ఈ సినిమా రికార్డులు ఇప్పట్లో ఎవరూ బ్రేక్ చేయలేకపోవచ్చు.



## వారంలో చూసే లాభం ఒక్క పూటలో ఇచ్చేసిన బన్నీ!



జీవింతం ఎంత సింపుల్ గా ఉంటే జీవితాంతం అంత సంతోషంగా ఉండగలమని నమ్మే తారుల. తాజాగా బన్నీ ఒక్క పూటలోనే లక్షల రూపాయలు ఖర్చు చేసాడు.సెలబ్రిటీ లైఫ్ స్టైల్ ఎలా ఉంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు. వాళ్ల స్థాయిని బట్టి లైఫ్ స్టైల్ ని డిజైన్ చేసుకుని వెళ్తుంటారు. అందుకోసం లక్షలు ఖర్చు అవ్వొచ్చు..కోట్లు ఖర్చు అవ్వొచ్చు. కానీ బన్నీ స్టార్ హోటల్ లోనూ భోజనం చేయగలడు. కాకా హోటల్ లో సైతం లంచ్ చేసేంత సింపుల్ సిటీ అతడి సొంతం. %-%పుష్ప%-% షూటింగ్ సమయంలో ఓ రోడ్డు పక్కన చిన్న హోటల్ లో బన్నీ బ్రేక్ ఫాస్ట్ చేయడం అప్పట్లో ఓ సంచలనంగా మారింది. ఆ తర్వాత విక్టరీ వెంకటేష్ కూడా సాధారణ హోటల్ కి వెళ్లి వాళ్లతో కలిసి భోజనం చేయడం అంతే వైరల్ అయింది. వీరిద్దరి సిద్ధాంతం ఒక్కటేజీవింతం ఎంత సింపుల్ గా ఉంటే జీవితాంతం అంత సంతోషంగా ఉండగలమని నమ్మే తారుల. తాజాగా బన్నీ ఒక్క పూటలోనే లక్షల రూపాయలు ఖర్చు చేసాడు? వారమంతా కష్టపడితే గాని చూడని డబ్బును ఒక్క పూటలోనే ఓ రెస్టారెంట్ కి చెల్లించి షాక్ ఇచ్చాడు బన్నీ. ఆ వివరాల్లోకి వెళ్తే. బన్నీ ఇటీవల బెల్జియం పర్యటించిన సంగతి తెలిసిందే. తన స్నేహితులతో కలిసి పుట్టిన రోజు పార్టీని ఘనంగా చేసుకోవాలనుకున్నాడు.

## ఇది కూడా పుకారేనా మేడం...!



%ఇండియన్ సినీ ప్రేమికులకు నోరా ఫతేహీ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఈ అమ్మడు కెనడియన్ అయినప్పటికీ ఇండియన్ సినీ ప్రేక్షకుల హృదయాల్లో తనదైన ముద్ర వేసింది. కేవలం హిందీ సినిమాలకు మాత్రమే పరిమితం కాకుండా సౌత్ సినిమాల్లోనూ కనిపించడం ద్వారా దేశ వ్యాప్తంగా ఈ అమ్మడికి గుర్తింపు లభించింది. సాధారణంగానే అందమైన హీరోయిన్స్‌కి ఫాలోయింగ్ ఎక్కువగా ఉంటుంది. అయితే నోరా ఫతేహీ అంతకు మించి అంటూ సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్‌కి ఏమాత్రం తీసిపోకుండా మిలియన్‌ల కొద్ది ఫాలోవర్స్‌ను కలిగి ఉంది. ఈమె గురించిన ఏ చిన్న విషయం అయినా జాతీయ స్థాయిలో చర్చ జరగడం, జాతీయ స్థాయి మీడియా సంస్థల్లో కవరేజ్ రావడం మనం కామన్‌గా చూస్తూ ఉంటాం. ఈమె గురించి ఎక్కువగా ప్రేమ, పెళ్లి వార్తలు రావడం మనం రెగ్యులర్‌గా చూస్తూ ఉంటాం.సోషల్ మీడియాలో నోరా ఫతేహీ గురించి..నోరా ఫతేహీ గతంలో ఆ సెలబ్రిటీతో ప్రేమలో ఉంది, ఈ సెలబ్రిటీని వివాహం చేసుకోబోతుంది అంటూ సోషల్ మీడియాలో కొన్ని మెయిన్ స్ట్రీమ్ మీడియా సంస్థల్లోనూ పుకార్లు షికార్లు చేసిన విషయం తెల్సిందే. కానీ అవేవి నిజం కాదని పలు సార్లు నిరూపితం అయింది. పలు సార్లు తన గురించి వస్తున్న వార్తలను, ముఖ్యంగా ప్రేమ విషయాల గురించి వస్తున్న వార్తలు నిజం కాదని, అవి పుకార్లే అని చెప్పకనే చెబుతూ వచ్చింది. తాజాగా మరోసారి నోరా ఫతేహీ గురించి షాకింగ్ విషయం ప్రచారం జరుగుతోంది. ఇటీవల ఈమె ఫుట్‌బాల్ ఆటగాడు అష్రాఫ్ హకీమి తో సన్నిహితంగా ఉంటుందని, అతడితో పలు చోట్ల కనిపిస్తోంది అంటూ సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోలు సైతం వస్తున్నాయి. ఆయనతో డాన్స్ చేసిన వీడియోలు వైరల్ కావడంతో ఈ వార్తలు మరింతగా ఊపందుకున్నాయి. ప్రస్తుతానికి ఈ అమ్మడు ఈ విషయమై మౌనంగా ఉండటంతో అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఫుట్‌బాల్ ప్లేయర్‌తో ప్రేమాయణం...మొరాకోలో ఇటీవల జరిగిన ఆఫ్రికా కప్ ఆఫ్ నేషన్స్ కు నోరా ఫతేహీ హాజరు అయింది. ఆ సమయంలో అష్రాఫ్ హకీమి తో ఆమె సన్నిహితంగా ఉన్నట్లుగా అనిపించిందని, పైగా దుబాయ్ లోనూ వీరిద్దరూ కనిపించారని, ఒక కార్యక్రమంలో కలిసి డాన్స్ చేశారు అంటూ చాలా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. కొన్ని ఫోటోలు, వీడియోలు సైతం సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఈమధ్య కాలంలో ఏఐ ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో ఎక్కువ కావడంతో నోరా ఫతేహీ డాన్స్ చేస్తున్న వీడియోలు నిజమేనా అనే ఈ వార్తలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్న ఈ సమయంలో ఆమె అభిమానులు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా, ఇతర సోషల్ మీడియా ఎందుకు మీరు అతడితో క్లోజ్‌గా ఉంటున్నారు... ఇద్దరి మధ్య ప్రేమ వ్యవహారం ఉందా అని ఆమెను డైరెక్ట్‌గా ప్రశ్నిస్తున్నారు.కాంచన 4 సినిమాలో నోరా ఫతేహీగతంలో మీరు చాలా సార్లు ఇలాంటి వార్తలు వచ్చిన సమయంలో పుకార్లు అంటూ కొట్టి పారేశారు..



## సంక్రాంతి రేస్..గ్లామర్ వేవ్‌తో ఆ ముగ్గురే టాప్!

ప్రతి సంక్రాంతికి తెలుగు సినిమాలు భారీ స్థాయిలో పోటీపడుతుండటం అందరికి తెలిసిందే. ఈ సీజన్‌లో సినిమాలు రిలీజ్ చేయాలని, భారీ క్రౌడ్‌ని క్యాష్ చేసుకుని బాక్సాఫీస్ వద్ద కలెక్షన్‌లు కొల్లగొట్టాలని స్టార్ హీరోల నుంచి స్టార్ డైరెక్టర్ల వరకు ఎదురు చూస్తుంటారు. సంక్రాంతి బరిలో తమ సినిమాలతో నిలుస్తుంటారుఅదే తరహాలో 2026 సంక్రాంతికి పలు క్రేజీ సినిమాలు బాక్సాఫీస్ వద్ద పోటీపడుతున్నాయి. పాన్ ఇండియా సినిమాలతో పాటు మినిమమ్ బడ్జెట్ చిత్రాల వరకు విడుదలవుతున్నాయిఈ సినిమాలతో స్టార్ హీరోలు, డైరెక్టర్లే కాకుండా స్టార్ హీరోయిన్‌లు కూడా తమ సినిమాలతో బరిలోకి దిగుతూ ఈ సంక్రాంతికి గ్లామర్‌ని యాడ్ చేస్తున్నారు. నయనతార నుంచి కేథరిన్ వరకు ఈ సంక్రాంతికి పోటీపడుతున్నారు. ఈ పోటీలో ముగ్గురు క్రేజీ భామలు మాత్రం పై చేయి సాధిస్తున్నట్టుగా తెలుస్తోంది. సంక్రాంతి సమరంలో ముందుగా థియేటర్లలోకి వస్తున్న మూవీ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ కామెడీ హారర్ యాక్షన్ థ్రిల్లర్ %-%ది రాజాసాబ్%-%. జనవరి 9నే ఐదు భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో రిలీజ్ అవుతోందిఇందులో ముగ్గురు క్రేజీ భామలు మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ది కుమార్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. మారుతి డైరెక్ట్ చేసిన ఈ మూవీ బిజినెస్ పరంగా మంచి క్రేజ్‌ని సొంతం చేసుకుని ప్రేక్షకుల్లో హైప్‌ని క్రియేట్ చేసింది. రీసెంట్‌గా విడుదలైన ఈ మూవీ ట్రైలర్ సినిమాపై కొంత మందిలో ఉన్న అనుమానాల్ని పటాపంచలు చేసింది. ఇందులో గ్లామర్ డోస్‌తో కనిపించి మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ది కుమార్ అటెన్షన్‌ని గ్రాబ్ చేయడంలో టాప్‌లో నిలిచారుఇదే రేసులో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న %-%మన శంకరవరప్రసాద్‌గారు%-% మూవీతో నయనతార, కేథరిన్ బరిలోకి దిగుతున్నారు. అయితే ఇందులో గ్లామర్ డోస్ తగ్గించడంతో ఈ ఇద్దరు ప్రేక్షకుల అటెన్షన్‌ని మాత్రం గ్రాబ్ చేయలేకపోయారు. ఇక మాస్ మహారాజా రవితేజ హీరోగా కిషోర్ తిరుమల రూపొందిస్తున్న %-%భర్త మహాశయులకు విజ్ఞప్తి%-% కూడా రిలీజ్ అవుతోంది. ఈ మూవీలో రవితేజకు జోడీగా అషిక రంగనాథ్, డింపుల్ హయాతీ నటించారు. ఈ ఇద్దరిలో అషిక రంగనాథ్ బికినీ ధరించి హీట్ పుట్టించే ప్రయత్నం చేసినా ప్రేక్షకుల దృష్టిని మాత్రం ఆకర్షించలేకపోయిందిశర్వానంద్ సైలెంట్‌గా %-%నారీ నారీ నడుమ మురారి%-%తో బరిలోకి దిగుతున్నాడు. ఇందులో సాక్షీ వైద్య, సంయుక్త హీరోయిన్‌లుగా నటించారు. సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి హడావిడీ లేకపోవడంతో వీరి ప్రభావం కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఇక యంగ్ హీరో నవీన్ పొలిశెట్టి నటించిన %-%అనగనగ ఒక రాజు%-% కూడా ఈ సంక్రాంతికే రిలీజ్ అవుతోంది. ఇందులో నవీన్‌కు జోడీగా మీనాక్షీ చౌదరి నటించింది. సినిమా అంతా ఫ్యామిలీ ఎంటర్ టైనర్ కావడంతో మీనాక్షికి గ్లామర్‌కు స్పేస్ లభించలేదు. దీంతో వీరిందరినీ పక్కకు నెట్టి గ్లామర్ డోస్‌తో %-%ది రాజా సాబ్%-% భామలు మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ది కుమార్ సంక్రాంతి సమరంలో పైచేయి సాధించి టాప్‌లో నిలిచారు. తమదైన మార్కు గ్లామర్‌తో ఈ సంక్రతికి ప్రేక్షకులని ఈ భామలు మెస్మరైజ్ చేయబోతున్నారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at ,HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com